

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :201 | మంగళవారం నవంబర్ 17, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

ఆధునిక యుద్ధంలో ఎవరూ సురక్షితం కాదు



సీడీఎస్ రాజా సుబ్రమణి

2లో

అందుకే హనీట్రాప్‌లు వాడేది: ఎయిర్ చీఫ్ మార్షల్



2లో

బిల్కిస్ బానో కేసు:

దోషులకు బెయిల్.. జీవిత ఖైదు నిలిపివేత



2లో

కౌశిక్‌రెడ్డి పిటిషన్ కొట్టివేసిన

హైకోర్టు



2లో

హైకోర్టులో

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి చుక్కెదురు

- వీణవంక కేసులో హైకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే.
- కరీంనగర్ సీపీని దూషించారనే ఆరోపణలపై కేసు.
- వాయిస్ శాంపిల్ ఇవ్వాలని పోలీసుల నోటీసులు.
- పోలీసుల చర్యను సవాల్ చేసిన కౌశిక్‌రెడ్డి.

తనఖా పెట్టిన ఇళ్ల పట్టాలు వెనక్కి.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాల లబ్ధిదారులు తనఖా పెట్టిన పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు వెనక్కి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వ సబ్సిడీ, లబ్ధిదారుల వాటా, బ్యాంకు రుణం ద్వారా నిధులు సమకూర్చేవారు. రుణాల కోసం లబ్ధిదారులు ఇళ్ల పట్టాలను తనఖా పెట్టేవారు. రుణ వాయిదాలన్నీ చెల్లించిన తర్వాత పట్టాలు తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ కారణాలతో లక్షలాది మంది లబ్ధిదారుల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు తహసీల్దారు కార్యాలయాల్లోనే ఉన్నాయి. ఇటీవల 22ఏ వివాదానికి సంబంధించిన సమీక్ష జరిగినప్పుడు.. తహసీల్దారు కార్యాలయాల్లో ఉన్న పట్టాల విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను వెంటనే లబ్ధిదారులకు తిరిగి ఇచ్చేయాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు.



ఐసీసీ చైర్మన్‌గా జై షా ఏకగ్రీవ ఎన్నిక..

- రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జై షా.
- జై షాకు నారా లోకేశ్ శుభాకాంక్షలు.
- ఆయనపై నమ్మకానికి ఏకగ్రీవ ఎన్నికే నిదర్శనం.
- పునర్నియామకం భారత్‌కు గర్వకారణం.

2లో

మంత్రి లోకేశ్ అభినందనలు

విశాఖలో కిలేడీ.. ఘరానా చోరీ



2లో

- మహిళకు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన కిలేడీ.
- అనారోగ్యమంటూ ఇంట్లోనే రోజుల తరబడి మకాం.
- బీరువాలోని బంగారు ఆభరణాలు చోరీ.
- 11.3 గ్రాముల డైమండ్ నెక్లెస్ సహా నగలు మాయం.
- పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు చేసి దర్యాప్తు.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..



- సాయంత్రానికి తుపానుగా బలపడే అవకాశం.
- 19, 20 తేదీల్లో కోస్తాంధ్రకు వర్ష సూచన.
- ఏడు జిల్లాలపై తుపాను ప్రభావం ఉండే అవకాశం.
- 23.87 లక్షల హెక్టార్ల పంటలపై ప్రత్యేక దృష్టి.
- తీరప్రాంత 10 జిల్లాల్లో 9.51 లక్షల హెక్టార్ల పంటల రక్షణ.
- 30,635 బోట్లు సురక్షితంగా తీరానికి చేరిక.
- కోతకు సిద్ధమైన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

అమరావతి: బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండంపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సాయంత్రానికి తుపానుగా బలపడే సూచనలున్నాయని అధికారులు ఆయనకు వివరించారు. ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో వర్ష సూచనలు ఉన్నట్లు తెలిపారు. పరిస్థితిని అంచనా వేస్తూ.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. కేంద్ర బృందం సిఫారసులను అమలు చేయాలని ఆదేశించారు. అర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా వివిధ జిల్లాల్లో ప్రభావం ఉంటుందని అధికారులు ఆయనకు వివరించారు.

2లో

తుపాను దృష్ట్యా రైతులు, జాలర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తుపాను ప్రభావంతో పంటలకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23.87 లక్షల హెక్టార్ల పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

పోలీస్ బ్యాండ్ క్రమశిక్షణకు ప్రతీక

- హకీంపేట్‌లో 27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు ప్రారంభం.
- పోటీల్లో పాల్గొన్న 21 పోలీస్ బ్యాండ్ బృందాలు.



2లో

ఉత్తమ్ వ్యాఖ్యలపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు



2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 17, 2026

సంపాదకీయం

'ప్రపంచాన్ని ఎలా లోపలికి తీసుకుంటానో అలాగే ప్రెజెంట్ చేయాలని..."

నా యూనివర్సిటీ చదువులోను, నేను తీసుకున్న జర్నలిజం శిక్షణ లోను ఎక్కువగా తారసపడేది నాన్ ఫిక్షన్ రచనలే. నాన్ ఫిక్షన్ జీవితాన్ని ఝుఖ్ం (ఘటనల) సమాహారంగా చూస్తుంది. అకడమిక్, జర్నలిస్టిక్ రైటింగ్‌లో...

నా యూనివర్సిటీ చదువులోను, నేను తీసుకున్న జర్నలిజం శిక్షణ లోను ఎక్కువగా తారసపడేది నాన్ ఫిక్షన్ రచనలే. నాన్ ఫిక్షన్ జీవితాన్ని ఝుఖ్ం (ఘటనల) సమాహారంగా చూస్తుంది. అకడమిక్, జర్నలిస్టిక్ రైటింగ్‌లో బైనరీ పాలిటిక్స్ కూడా ఎక్కువ. అంటే మంచీ చెడూ అనే రెండు ధ్రువాలే తప్ప మధ్యలో ఏమీ ఉండవన్నట్టు రాస్తారు. కానీ జీవితం అనేది మంచీచెడులకు మధ్యే ఎక్కువ నడుస్తుంది, ఝుఖ్ం కు వెనకాలే ఎక్కువ జరుగుతుంది. అందుకే నాన్ ఫిక్షన్‌లో జీవితపు ఎన్నో వైరుధ్యాలను పట్టుకోలేం అనిపిస్తుంది. అందుకే కథా రచన నాకు ముఖ్యం.

నా మొదటి కథ 'చెదిరిన ఆదర్శం' 2013లో రాసాను. అప్పట్లోనే నేను ఖమ్మ జిల్లాలో చిన్న పల్లెటూరి నుంచి యూనివర్సిటీలో చదువుకోవటానికి వచ్చాను. యూనివర్సిటీలో నాకు ఎదురైన ఆదర్శవాదానికీ, నా ఇంట్లో వాస్తవాలకూ మధ్య తేడా గురించి ఆ కథలో రాశాను..

ఇప్పటిదాకా నాకు జరిగినవో, నా చుట్టూ జరిగినవో-- అవే రాసాను. తెలిసిన మనుషులు, చూసిన విషయాలే నా కథల్లోకి వచ్చాయి. నా 'సిలకం డబ్బా' కథల పుస్తకంలో కథలన్నీ అలాంటివే. కానీ జరిగింది జరిగినట్టే రాయటం ఎప్పుడూ వీలవదు. కొంత కల్పించి రాయక తప్పదు. చిత్రమైన విషయం ఏమిటంటే-- నా కథలు చదివినవాళ్ళు కొంతమంది నేను కల్పించి రాసినవాటిని నిజంగా జరిగిన విషయాలనుకున్నారు, నిజంగా జరిగినవి రాస్తే అవి కల్పించి రాసాననుకున్నారు.

నేను 90ల్లో పల్లెటూరిలో పుట్టి పెరిగాను. నా ముందు తరం కాస్త నెమ్మదైన జీవితాన్ని గడిపింది. మనుషుల మధ్య దగ్గరతనం ఎక్కువ ఉండేది. అలాంటి ప్రపంచం ఆఖరి దశలో నా బాల్యం గడిచింది. నేను పెరిగి పెద్దయ్యేసరికి చుట్టూ టెక్నలాజికల్ బూమ్. మా తరం ఈ రెండు ప్రపంచాల మధ్య చిక్కుకున్న తరం అనిపిస్తుంది. మేం ఎంతగా ఈ కొత్త కాలానికి అడాప్ట్ అయినా ఎప్పుడోకప్పుడు సహజమైన జీవితం నుంచి ఎంత దూరం వచ్చేసామన్నది స్ఫురిస్తుంది. ఆ స్ఫురణ మా పరుగును ఆపేది కావచ్చు, లేదా రాజీపడి మరింత మెకానికల్‌గా ఐపోయేట్టూ చేయవచ్చు. ఈ పరిస్థితికి బాహ్య పర్యవసానాల గురించి చాలామంది రాసారు. గ్లోబలైజేషన్ వల్ల వృత్తులు పోవటం, ఊరికి దూరమై పట్టణాలకు వలస రావటం గురించి చాలా కథలే వచ్చాయి. కానీ ఈ పరిస్థితి అంతరంగంలో కలగజేసే సంఘర్షణ గురించి ఎక్కువమంది రాయలేదు.

రాయటంలో రెండు రకాల పద్ధతులు ఉంటాయి అనుకుంటాను. కథకు మొదలేమిటీ ముగింపేమిటీ అన్నది అంతా ఒక అవగాహనకు వచ్చాక రాయటం మొదలుపెట్టడం ఒక పద్ధతి. నేను మొదట్లో చాలా కథలను ఇలాగే రాసాను. ఇలాగాక, ఏదో ఒక అస్పష్టమైన ఆలోచనతోనో ప్రేరణతోనో రాయటం మొదలుపెట్టి, రాస్తూన్న క్రమంలోనే దానికి ఒక స్పష్టమైన రూపాన్ని ఇవ్వటం ఇంకో పద్ధతి. ఈ పద్ధతిలో మన కథని మనం రాస్తూనే కనుగొంటాం. నా కథల పుస్తకంలోని కథల్లో అన్నిటికన్నా చివర రాసిన 'సమాధి తోట' ఇలా రాసిన కథే. ఆ కథను మా ఇంట్లో పెంపుడు పిల్లి గురించి రాద్దాం అని మొదలుపెట్టాను. కానీ ఆ కథ చివరకు నా కుటుంబంలో దగ్గరివాళ్ల మరణాల గురించి తలపోసుకునే కథగా మారింది. ఈ కథ మొత్తం రాయటానికి ఒక వారం రోజులు పట్టింది. ఆ వారంలో ప్రతి రోజూ రాయటానికి కూర్చోగానే అనుకోని విషయాలు వచ్చి కథలోకి చేరేవి. దాంతో రైటింగ్ ప్రాసెస్ కూడా చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. ఇదే నా స్వభావానికి నప్పే పద్ధతేమో అనిపించింది. ఈ పద్ధతిని మరింత ఎక్స్‌ప్లోర్ చేస్తూ కథలు రాయాలని ఉంది.

నేను పొలిటికల్లీ కాన్షియస్ వ్యక్తినే. నాకు రాజకీయ, సామాజిక సిద్ధాంతాల మీద అవగాహన ఉంది. వాటి అవగాహనతో సమాజాన్ని ఎలా అర్థం చేసుకోవచ్చో తెలుసు. కానీ ఐడియాలజీస్ ఎప్పుడూ వ్యక్తులను ప్రత్యేకంగా చూడవు. ఆ వ్యక్తుల మధ్య పోలికలను (జూఖ్‌వతీఅం) పట్టుకోవడానికి ప్రయత్నిస్తాయి. వారిని కేటగరైజ్ చేయటానికి, ఆర్గనైజ్ చేయటానికి ప్రయత్నిస్తాయి. నేను సిద్ధాంతాల లెన్స్‌తో మనుషుల్ని చూడటం మొదలుపెడితే వాళ్ళలో చాలామందిని ఒక్కటిగా చేసే కామన్ థీమ్స్ మాత్రమే కనిపిస్తాయి. వాళ్ళని ఎవరికి వారుగా విడదీసే ప్రత్యేకతలు, వైరుధ్యాలు కనిపించవకపోవచ్చు. కానీ ఈ ప్రత్యేకతలను, వైరుధ్యాలను పట్టుకోగలిగినప్పుడే మనం జీవితాన్ని ఇంకా దగ్గరగా, స్పష్టంగా చూపించగలం. అందుకే నేను రాజకీయ, సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తినే అయినప్పటికీ, రాసినప్పుడు పాత్రల్నీ, సంఘటనల్నీ ఆ అవగాహనకు అతీతంగా చూడటానికి ప్రయత్నిస్తాను. ప్రపంచాన్ని ఎలా లోపలికి తీసుకుంటానో అలాగే ప్రెజెంట్ చేయాలని అనుకుంటాను. ఆ విషయంలో రాజీపడను.

ఎప్పటి నుంచో నా లోపల ఒక నవల నలుగుతూ ఉంది. యూనివర్సిటీ కేంపస్ నేపథ్యంలో, నా అంతరంగ అనుభవం పునాదిగా ఆ కథ జరుగుతుంది. ఇప్పటిదాకా రాసిన కథలన్నీ జరిగిన విషయాలకు చాలా దగ్గరగా రాసాను. ఇప్పుడు ఈ నవలలో ఇమేజినేషన్ ఎక్కువ వాడి రాయాలని ఉంది. అలాగే నేను ఇప్పటిదాకా రాసినవన్నీ దాదాపు ఫస్ట్ పెర్సన్‌లో రాసినవే. అలా 'నేను' అని కథ చెప్తున్న పాత్ర మీద నా సెన్సిబిలిటీస్ తెచ్చి మోపుతున్నానేమో అనిపిస్తుంది. అలా కాకుండా రాయబోయే నవలని పూర్తిగా థర్డ్ పర్సన్‌లో రాయాలని ఉంది.

నా సెన్సిబిలిటీకి దగ్గరగా రాసినవాళ్ళ రచనలను నేను మళ్ళీ మళ్ళీ చదువుకుంటాను. అవి కాల గమనంలో నిలకడగా నిలబడి ఏదో ఒక కోణంలో కొత్తగా కనిపిస్తూ, మనకి కొత్తది ఏదో నేర్పిస్తూ ఉంటాయి. అలాంటివి నేను రాయగలనో లేదో తెలీదు కానీ కొన్ని ఏళ్ళ తర్వాత నేను రాసినవి కనీసం నాకు నేను ఇష్టంగా చదువుకోగలిగేలా ఉండాలి.

తెలుగు సాహిత్యంలో పుస్తక సమీక్షలు ఎక్కువ పొగడ్తలకో తెగడ్తలకో పరిమితమై ఉంటాయి. చాలా కొద్దిమంది మాత్రమే మన రచనలోను, శైలిలోనూ మనకే అస్పష్టంగా ఉన్న విషయాలను ఎత్తి చూపిస్తూ, కొత్త కోణాలను విశదపరుస్తూ సమీక్షలు రాయగలరు. అలాంటి సమీక్షలు కొత్తగా రాసేవాళ్ళకి ఉపయోగపడతాయి.

ఎక్కడున్నా మిమ్మల్ని పట్టుకుంటాం: ఆ యూఎస్ కమాండర్లకు ఇరాన్ హెచ్చరిక



ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసిన తొలిరోజే మినాబ్‌లోని ఓ పాఠశాలను టార్గెట్ చేయడంతో 160 మందికి పైగా చిన్నారులు, 14మంది టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా తప్పిదంతోనే ఆ దాడి జరిగినట్లు గతంలో పలుమార్లు వార్తలు వచ్చాయి. దీనిపై తాజాగా దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేసింది. మినాబ్ పాఠశాలపై దాడి చేయాలని ఆదేశాలిచ్చిన అమెరికా యుద్ధనౌక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేఫ్రీ యీ యార్క్, కమాండింగ్ ఆఫీసర్ లీ ఆర్ టేట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. క్షిపణులు ప్రయోగించి.. చిన్నారుల మరణానికి కారణమైన వీరిని ఎక్కడున్నా తప్పకుండా పట్టుకుంటామని హెచ్చరించింది. "అమాయకులైన విద్యార్థుల ప్రాణాలు ఎలా తీయగలిగారు..? వారికి పిల్లలు లేరా?" అని రాయబార కార్యాలయం ప్రశ్నించింది.తమ అధికారులపై దాడి చేస్తే.. పరిస్థితులు మరింత తీవ్రంగా మారుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌ను హెచ్చరించిన మరుసటి రోజే ఇరాన్ నుంచి ఈ బెదిరింపు రావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్‌లోని ఐఆర్‌జీసీ స్థావరాలపై దాడులు చేస్తుండగా మినాబ్‌లోని ఓ పాఠశాలను అమెరికాకు చెందిన తొమహాక్ క్షిపణి తాకిన సంగతి తెలిసిందే. ఈ పాఠశాల ప్రాంగణంలోనే ఐఆర్‌జీసీ స్థావరం ఉందని అమెరికా వాదిస్తోంది. అయితే, నిఘా వర్గాల తప్పుడు సమాచారంతోనే అగ్రరాజ్యం ఈ దాడి చేసినట్లు కథనాలు వెలువడ్డాయి.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..

మొదటిపేజీ తరువాయి

తీరప్రాంత 10 జిల్లాల్లో 9.51లక్షల హెక్టార్ల పంటల రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. " 16 జిల్లాల్లోని 2.69 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలపై పర్యవేక్షణ ఉంటుంది. కోతకు సిద్ధమైన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 30,635 బోట్లు సురక్షితంగా తీరం చేరాయి. ఉద్యాన పంటలకు నష్టం జరిగితే వారంలో పూర్తి వివరాలు ఇవ్వాలి" అని అచ్చెన్నాయుడు తెలిపారు.

ఐసీసీ ఛైర్మన్‌గా జై షా ఏకగ్రీవ ఎన్నిక..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఛైర్మన్‌గా జై షా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు చేశారు. జై షా సంపాదించుకున్న నమ్మకానికి ఏకగ్రీవ నిర్ణయమే నిదర్శనమన్నారు. ఆయన పునర్నియామకం భారత్‌కు గర్వకారణమని కొనియాడారు. క్రికెట్‌ను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఇండోనేసియాలోని బాలి వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో.. డైరెక్టర్లు జై షాను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే.

పోలీస్ బ్యాండ్ క్రమశిక్షణకు ప్రతీక: డీజీపీ

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్: పోలీస్, మార్షల్ బ్యాండ్ సంప్రదాయానికి దేశంలో శతాబ్దాల చరిత్ర ఉందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. పోలీస్ బ్యాండ్ అనేది బలగాల క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పారు. సికింద్రాబాద్ హకీంపేట్‌లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో 27వ అఖిల భారత పోలీసు బ్యాండ్ పోటీలను ఆయన ప్రారంభించారు. 21 పోలీస్ బ్యాండ్ బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండటం శుభపరిణామమని చెప్పారు. సీఆర్పీఎఫ్, పోలీసుల మధ్య ఎన్నో ఏళ్లుగా మంచి అనుబంధం ఉందన్నారు. దేశ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సమన్వయం, పరస్పర సహకారం ఎంతో కీలకమని తెలిపారు.

ఇటీవల కాలంలో నేను విన్న అత్యుత్తమ జోక్ ఇదే: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలో తాగునీటి సమస్యపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేదని మంత్రి ఉత్తమ్ పేర్కొనడంపై కేటీఆర్ వ్యంగ్యంగా స్పందించారు. "ఇటీవల కాలంలో నేను విన్న అత్యుత్తమ జోక్ ఇది. కాంగ్రెస్ జోకర్లను ఎన్నుకుంటే.. సర్కస్ చూడాల్సిందే" అని ఆయన పేర్కొన్నారు.

హైకోర్టులో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి (ఝుఎఱ ఖుఖంప్ట్రఱఎ =వఎఎఎ)కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వీణవంకలో నమోదైన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కరీంనగర్ సీపీని దూషించారనే ఫిర్యాదుతో వీణవంక పీఎస్‌లో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసులో వాయిస్ శాంపిల్ ఇవ్వాలని ఆయనకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీనిపై కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు వాయిస్ శాంపిల్స్ సేకరిస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనల అనంతరం కౌశిక్‌రెడ్డి పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

అక్రమంగా అండాల సేకరణ కేసు.. నేటితో ముగియనున్న నిందితుల కస్టడీ



హైదరాబాద్: అక్రమంగా అండాల సేకరణ కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోంది. 5 రోజుల పాటు 8 మంది నిందితులను కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించారు. నేటితో నిందితుల కస్టడీ ముగియనుంది. మధ్యాహ్నం సికింద్రాబాద్ కోర్టులో వారిని హాజరుపర్చనున్నారు. ఐదు ఫెర్టిలిటీ సెంటర్లపై అధికారుల ఫిర్యాదుతో జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మియాపూర్, మహంకాళి, మలక్‌పేట పీఎస్‌లో కేసులు నమోదయ్యాయి. విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలపై తదుపరి దర్యాప్తు కొనసాగనుంది.

1,300కుపైగా డ్రోన్లు.. రష్యాపై ఉక్రెయిన్ అతిపెద్ద వైమానిక దాడి!

ఇంటర్నెట్ డెస్క్: రష్యాపై ఉక్రెయిన్ భారీస్థాయిలో విరుచుకుపడింది. ఏకంగా 1,300కుపైగా డ్రోన్లను ప్రయోగించింది. 2022లో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలు కీవ్ జరిపిన అతిపెద్ద వైమానిక దాడి ఇదే కావడం గమనార్హం! అయితే, ప్రత్యర్థి (ఖఎతీఝఱఅవ) ప్రయోగించిన డ్రోన్లలో చాలావాటిని తమ గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని రష్యా రక్షణశాఖ తెలిపింది. యుద్ధం ముగింపు విషయంలో అమెరికా మధ్యవర్తిత్వంలో ఇటీవల రెండు దేశాల మధ్య శాంతి చర్చలు విఫలమైన రోజుల వ్యవధిలోనే ఈ దాడులు జరిగాయి.

వైమానిక దాడుల్లో భాగంగా రష్యాను క్రిమియాతో అనుసంధానించే, ఐరోపాలోనే అత్యంత పొడవైన వంతెననూ ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకుంది. దీంతో వంతెనపై రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని క్రిమియా గవర్నర్ వెల్లడించారు. కొన్ని నెలలుగా రష్యాతోపాటు క్రిమియా, నల్ల సముద్రం, అజోవ్ సముద్రంలోని లక్ష్యాలపై ఉక్రెయిన్ తన

ఆధునిక యుద్ధంలో ఎవరూ సురక్షితం కాదు

మొదటిపేజీ తరువాయి

కాలంతోపాటు యుద్ధరంగ స్వరూపం పూర్తిగా మారిపోతోందని.. ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు సైన్యం తనను తాను మెరుగుపరుచుకుంటూనే ఉండాలని రక్షణ దళాల అధిపతి జనరల్ ఎన్ఎస్ రాజా సుబ్రమణి పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఉపగ్రహ ఆధారిత నిఘా, డ్రోన్‌లు ఆధునిక యుద్ధ స్వరూపాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా నానాటికీ విస్తరిస్తున్న ఆధునిక యుద్ధ భూమిలో ఎవరూ సురక్షితంగా ఉండే అవకాశం లేదని హెచ్చరించారు. దేశాల ఆర్థిక పరిస్థితులు, సాంకేతిక ఆధిపత్యంలో పెరుగుతున్న పోటీ, యుద్ధ క్షేత్రాల విస్తరణ వంటివి భవిష్యత్ సంఘర్షణల స్వరూపాన్ని నిర్ధారించే కీలక అంశాలని తెలిపారు. దిల్లీలో జరిగిన ఏఎన్ఐ నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 3.0లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ప్రస్తుతం యుద్ధ క్షేత్రం క్రమంగా విస్తరిస్తోంది. గతంలో దేశాలను ఓడించాలంటే సైనికులను మాత్రమే లక్ష్యం చేసుకునేవాళ్లు. కానీ, ప్రస్తుతం ఆ దేశాన్ని అన్ని రకాలుగా బలహీనం చేయడానికి పరిశ్రమలు, నెట్‌వర్క్‌లు, విద్యుత్ కేంద్రాలు, పౌర నివాస ప్రాంతాలపైనా దాడులు చేస్తున్నారు. శత్రువుల దాడులను ఎదుర్కోవాలన్నా బలమైన రక్షణ వ్యవస్థలు కావాలి. అయితే, తక్కువ ధరతో తయారు చేసిన డ్రోన్ల ను ఎదుర్కోవడానికి మిలియన్ డాలర్లు విలువైన క్షిపణిని ఉపయోగిస్తే.. యుద్ధ ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలహీనమైపోతుంది. ఇటీవల అమెరికా తన పేట్రియాట్ క్షిపణులను వేగంగా ఖాళీ చేయడాన్ని మనం చూశాం. వాటిని తిరిగి సమకూర్చుకోవడానికి అగ్రరాజ్యానికి అనేక ఏళ్లు పడుతుంది. కాబట్టి అధునాతన పరికరాలతో పాటు.. చవకైన ఆయుధాలను, ఇతర పరికరాలను తయారు చేయడం కూడా ముఖ్యం"

"తమ ఆర్థిక, సైనిక బలాన్ని కాపాడుకోవాలనుకునే దేశాలకు కృత్రిమ మేధ, డేటా, కీలక ఖనిజాలపై నియంత్రణ చాలా అవసరం. వీటికోసం ప్రపంచ దేశాల మధ్య పోటీ పెరుగుతోంది. ప్రస్తుతం సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఉన్న అమెరికా-చైనాల మధ్య ఈ పోటీ మరింత స్పష్టంగా కనిపిస్తోంది. అదే సమయంలో ఇతర దేశాలు కూడా ఈ అంతరాన్ని వేగంగా తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. సుదీర్ఘకాలం కొనసాగే సంఘర్షణలను ఎదుర్కొనేందుకు దేశాలు తమ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం కూడా ఉంది" అని సీడీఎస్ పేర్కొన్నారు.

అందుకే హనీట్రాప్‌లు వాడేది: ఎయిర్ చీఫ్ మార్షల్

మొదటిపేజీ తరువాయి

మిలిటరీ, పరిశోధక నెట్‌వర్క్‌లను విదేశీ గూఢచర్యం నుంచి రక్షించుకొనేందుకు ఉన్నత స్థాయి చర్యలు చేపట్టినట్లు భారత వాయుసేన నూతన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ పేర్కొన్నారు. విదేశీ గూఢచర్య సంస్థలు హనీ ట్రాప్‌లతోపాటు.. ఇతర సైబర్ యుద్ధతంత్రాలను కూడా వాడుతున్నాయన్నారు. మొత్తం ఇంటెలిజెన్స్‌లో వలపు వలలు ఓ చిన్న భాగం మాత్రమే అని అభివర్ణించారు. వాస్తవానికి పబ్లిక్, ప్రైవేట్ రంగంలోని రక్షణ ల్యాబ్‌ల్లోని వ్యక్తులను టార్గెట్ చేసుకోవడానికి దీనిని వాడుతున్నట్లు వెల్లడించారు.

సైనిక కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను పబ్లిక్ ఇంటర్నెట్‌కు దూరంగా ఉంచడంతో విదేశీ ఇంటెలిజెన్స్ వర్గాలు వ్యక్తులను ట్రాప్ చేస్తున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ దీక్షిత్ వెల్లడించారు. ప్రైవేట్ రక్షణ సంస్థలు తమ ఉద్యోగులకు శిక్షణ సమయం నుంచే వీటిపై అవగాహన కల్పించాలన్నారు. ఇక నిజమైన ఆత్మనిర్భరత పారిశ్రామికోత్పత్తితో పాటు.. నేరుగా ఆయుధ సన్నద్ధతతో ముడిపడి ఉంటుందన్నారు. ఏదైనా యుద్ధం తలెత్తితే సోర్సుకోడ్‌లు, టెక్నాలజీ, విడిభాగాలు, మందుగుండు కోసం ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఉండకూడదన్నారు. భవిష్యత్తులో సైబర్, ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ వంటివి యుద్ధక్షేత్రాలుగా మారతాయన్నారు.

బిల్కిస్ బానో కేసు:

దోషులకు బెయిల్.. జీవిత ఖైదు నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

మరోవైపు చైనాపై నిశితంగా నిఘా ఉంచినట్లు ఐఏఎఫ్ చీఫ్ వెల్లడించారు. అటు నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కోవడానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వైమానిక సామర్థ్యం పెంచేలా కొత్త ప్రణాళికలు జోడిస్తున్నామన్నారు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో సామూహిక అత్యాచార కేసు లో ఇద్దరు దోషులకు విధించిన జీవితఖైదును సుప్రీంకోర్టు నిలిపివేసింది. వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో దోషులైన బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ రామన్‌లాల్ 17 ఏళ్లకుపైగా జైల్లో ఉన్నారని.. వారిలో ఒకరు తీవ్రమైన శారీరక వైకల్యంతో బాధపడుతున్నారని కోర్టు ఈ సందర్భంగా పేర్కొంది. వారిని వెంటనే విడుదల చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

ఈ కేసులో తమకు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను సమర్థిస్తూ బాంబే హైకోర్టు 2017లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ శిక్షను నిలిపివేయాలని అభ్యర్థించారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. తాజాగా ఇద్దరు దోషులకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. వారి అరెస్టుకు దారితీసిన పరిస్థితులు, సుదీర్ఘకాలం జైలులో గడిపిన కాలాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ తీర్పు వెలువరించింది.

అందుకే హనీట్రాప్‌లు వాడేది: ఎయిర్ చీఫ్ మార్షల్

కాగా.. 2022 ఆగస్టులో గుజరాత్ ప్రభుత్వం సత్ప్రవర్తన కారణం చూపి ఈ కేసులో 11 మంది దోషులను ముందస్తు విడుదల చేసిన సంగతి తెలిసిందే. వారిలో బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ రామన్‌లాల్ కూడా ఉన్నారు. అయితే దోషుల విడుదలపై అప్పట్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఈ ఉత్తర్వులను పలువురు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. దానిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. దోషులకు శిక్ష నుంచి ఉపశమనం కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని పేర్కొంటూ.. గుజరాత్ ప్రభుత్వ క్షమాభిక్ష ఉత్తర్వులను 2024 జనవరిలో కొట్టివేసింది. ఆ 11 మంది దోషులను తిరిగి జైల్లో పెట్టాలని ఆదేశించింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరగ్గా.. మూడేళ్ల కుమార్తెతో సహా ఆమె కుటుంబంలోని ఏడుగురు హత్యకు గురైన సంగతి తెలిసిందే.

విశాఖలో కి'లేడీ'.. ఘరానా చోరీ

మొదటిపేజీ తరువాయి



విశాఖపట్నం (గురుద్వారా): విశాఖపట్నంలో ఓ మహిళ ఘరానా చోరీకి పాల్పడింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై.. ఓ మహిళ ఇంటికి వచ్చి కుచ్చుటోపీ పెట్టింది. నాలుగో పట్టణ పీఎస్ పరిధిలోని అక్కయ్యపాలెంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అనారోగ్యంతో ఉన్నానంటూ వచ్చిన కి'లేడీ'.. రోజుల తరబడి ఇంట్లోనే మకాం వేసింది. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా బీరువాలోని బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది. ఇంట్లో భద్రపరిచిన బంగారు నగలు, వజ్రాభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. 11.3 గ్రాముల డైమండ్ నెక్లెస్, ఇతర బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

చెరువు బఫర్ జోన్‌లో నిర్మాణాలు

హైడ్రా ప్రజావాణికి 54 ఫిర్యాదులు

హైదరాబాద్, నవంబర్ 16: జన తెలంగాణ

చెరువు, నాలా బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడుతున్నారు. అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలున్నా పట్టించుకోవడంలేదు. చెరువు బఫర్‌లో మొదలు పెట్టి... ఎఫ్‌టీఎల్ లోకి జరిగి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలా ఇప్పటికే చాలా చెరువులను అన్యాక్రాంతం చేశారు.. హైడ్రా వచ్చిన తర్వాత ఆగినా.. భవిష్యత్తులో ఎలాంటి అక్రమాలకు ఆస్కారం లేకుండా.. ఫెన్సింగ్ వేసి చెరువు, బఫర్ హద్దులను నిర్ధారించాలని హైడ్రా ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు దారులు కోరారు. ఆఖరుకు వరద కాలువలను కూడా వదలడంలేదని.. దీంతో తాము నివాసాలుంటున్న ప్రాంతాలు వరద ముప్పును ఎదుర్కొంటున్నాయని వాపోయారు. అలాగే రహదారులపై ఆటంకాలు సృష్టిస్తున్నారని.. లింగంపల్లి రైల్వే స్టేషన్ రామయ్యనగర్‌లో డెడ్ అండ్ రోడ్డును వేదిక చేసేశారని.. దీంతో ఆ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లకు వెళ్లేందుకు దారిలేకుండా పోయిందని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి 54 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పరిశీలించారు. గూగుల్, శాటిలైట్ చిత్రాలను చూసి ఆ సమస్యల పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు. ఫిర్యాదులు ఇలా.. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అన్నోజీగూడలోని సర్వే నంబరు 87లో 4.20 ఎకరాల చెరువును కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. చెరువుకు ఆనుకుని నిర్మాణాలు జరుగుతున్నాయని.. హద్దులు నిర్ధారించి



కాపాడాలని కోరారు. అలాగే ఇదే ప్రాంతంలోని సర్వే నంబరు 90, 91లో దాదాపు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలని ప్రజావాణి ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ శివారులోని సర్వే నంబరు 230, 231 పరిధిలో నక్కవాగు నాలా 1.17 ఎకరాల మేర కబ్జా చేస్తున్నారు. అలాగే ఆ పక్కనే 4.07 ఎకరాల ప్రభుత్వ భూమిలో లే ఔట్ వేసి ప్లాట్లు అమ్ముకుంటున్నారు. ఈ రెండు అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని.. నక్కవాగు కబ్జా కాకుండా చూడాలని ప్రజావాణిలో కోరారు.

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ శ్రీ సాయి ఎన్‌క్లేవ్‌లో నాలా మీద గుడి నిర్మిస్తున్నారు. దాని విస్తీర్ణాన్ని పెంచేస్తున్నారు. ఈసీఐఎల్ ప్రాంతం నుంచి వర్షాకాలంలో పెద్దమొత్తంలో వరద ప్రవహిస్తుంది. ఆ నాలా ఆక్రమణకు గురైతే శ్రీ సాయి ఎన్‌క్లేవ్ కాలనీతో పాటు.. పరిసర నివాస ప్రాంతాల ముంపు సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. వెంటనే ఆలయ విస్తరణ జరగకుండా.. నాలా కబ్జా అవ్వకుండా చూడాలని హైడ్రా ప్రజావాణిలో శ్రీ సాయి కృష్ణ వెల్ఫేర్ సొసైటీవాళ్లు కోరారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ జోన్‌లోని ఘట్‌కేసర్ సర్కిల్ పరిధి రాంపల్లి గ్రామం సర్వే నంబరు 281 లో ఉన్న పెద్ద చెరువు బఫర్ జోన్లో నిర్మాణాలు పెద్దయెత్తున జరుగుతున్నాయి. ఆ నిర్మాణాలను అడ్డుకుని చెరువు బఫర్ జోన్ ను కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో కోరారు. గచ్చిబౌలి ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోని సాయిబాబా కాలనీలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల కింద షెడ్డులు వేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. అలాగే అక్కడ వరద కాలువను కూడా కబ్జా చేసేశారు. హైటెన్షన్ వైర్ల కింద ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని.. రహదారిలో ఉంచేయాలనే నిబంధనలున్నా.. తమ కాలనీకి రోడ్డు లేకుండా చేశారని.. వెంటనే ఆక్రమనలు తొలగించాలని సాయిబాబా కాలనీ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హిమాయత్ సాగర్ పరిధిలోని పంట పొలాల్లో 10 వరకూ రెడీ మిక్స్ కాంక్రీట్ యూనిట్లను పెట్టి అక్కడి వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నారని.. వాటికి ఎలాంటి అనుమతులు లేవని.. వాటిని తొలగించి కాలుష్యం బెడద లేకుండా చూడాలని పలువురు కోరారు. అలాగే మల్లంపేట, శంబీపూర్ విలేజ్‌లో విశ్వవాణి చెరువును కాపాడాలని ప్రజావాణిలో కోరారు. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం విలేజ్ సర్వే నంబరు 127లో ఉన్న చెరువులో పూడికను తొలగించి.. ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు సరి చేయాలని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో కోరారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

-- 3వ రోజు: 76 వార్డులలో భారీగా నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల తొలగింపు

హైదరాబాద్, నవంబర్ 16, జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) పరిధిలోని అన్ని జోన్లలో నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల (జశీఅర్‌తీబఖిఅశీఅ ఽ ణపఎశీశ్రీఱ్‌అశీఅ -- జడణ ఔుర్‌వ) గుర్తింపు మరియు తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం 3వ రోజును సోమవారం, నవంబర్ 16, 2026న విజయవంతంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమాన్ని కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 76 వార్డులలో నిర్వహించారు. ముఖ్యంగా జడణ వ్యర్థాలు పేరుకుపోయే ప్రాంతాలు, అక్రమంగా వ్యర్థాలను పారవేసే ప్రదేశాలు తక్షణ పారిశుధ్య చర్యలు చేపట్టాల్సిన ఇతర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 124 జడణ వ్యర్థాల హాట్‌స్పాట్‌లను గుర్తించి, 89 వ్యర్థాల నిల్వ ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేశారు.లి వ్యర్థాల తరలింపు కోసం మొత్తం 149 వాహన ట్రిప్పులు నిర్వహించి, సుమారు 342.5 మెట్రిక్



టన్నుల నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాలను తొలగించారు. అదనంగా, 23 చెరువుల వద్ద శుభ్రత పనులు చేపట్టగా, బహిరంగ ప్రదేశాల్లో నిరుపయోగంగా వదిలివేయబడిన వాహనాలకు సంబంధించి 53 నోటీసులు జారీ చేశారు.

ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని జోన కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, క్షేత్రస్థాయి అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు సహాయక సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించారు. వ్యర్థాలను గుర్తించడం, తొలగించడం మరియు సరైన విధానంలో తరలించడం వంటి చర్యలు చేపట్టారు.

స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన బహిరంగ ప్రదేశాలను నిర్వహించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉంది. పౌరులు, నిర్మాణ సంస్థలు మరియు కాంట్రాక్టర్లు నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాలను కేవలం అధీకృత మార్గాల ద్వారానే తరలించాలని, రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలను అక్రమంగా పారవేయకుండా సహకరించాలని కార్పొరేషన్ విజ్ఞప్తి చేస్తోంది.

పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు సుస్థిరమైన పట్టణ వాతావరణాన్ని నిర్మించేందుకు ప్రజలందరూ కార్పొరేషన్‌కు సహకరించాలని జవీజ విజ్ఞప్తి చేస్తోంది.

కంటోన్మెంట్ నియోజకవర్గంలో 1,459 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు

కంటోన్మెంట్ నవంబర్ 16 జన తెలంగాణ

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బాలం రాయి లోని లీ ప్యాలెస్ లో నిర్వహించారు. తిరుమలగిరి మండల పరిధిలో 833 మందికి, మారేడ్‌పల్లి మండలంలో 161 మందికి, సికింద్రాబాద్ మండలంలో 465 మందికి కలిపి మొత్తం 1,459 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరయ్యాయి.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్, నామినేటెడ్ సభ్యులు భానుక నర్మదా మల్లికార్జున్ హాజరయ్యారు...

ఎమ్మెల్యే శ్రీగణేష్ లబ్ధిదారులకు కలెక్టర్ గారితో కలిసి మంజూరైన పెన్షన్ పత్రాలను అందజేశారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అర్హులైన పేదలకు నూతనంగా పెన్షన్లు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజా



పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, అది ప్రతి లబ్ధిదారుడికి ఆత్మగౌరవం, ఆర్థిక భరోసా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళల పట్ల ఎంతో గౌరవం ఉందని, అందుకే మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పథకాలకు ఇందిరమ్మ పేరును పెడుతున్నారని అన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను అప్పులపాలు చేసిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తోందని తెలిపారు.

కంటోన్మెంట్ నియోజకవర్గంలో సుమారు 2,000 మంది నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అర్హత కలిగిన 1,459 మందికి పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సాయిరామ్, తిరుమలగిరి ఎమ్మార్వో బిక్షపతి, సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

రాజేంద్రనగర్ జోన్‌లో యూసీడీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం

హైదరాబాద్ నవంబర్ 16, జన తెలంగాణ

ఈరోజు రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన యూసీడీ (ఖజణ) కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.



ఈ సమావేశానికి యూసీడీ అడిషనల్ కమిషనర్ శ్రీమతి అనితా గ్రేస్ గారు, జాయింట్ కమిషనర్ శ్రీమతి రాధా గారు, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి మమతాబాయి గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జోన్ పరిధిలో అమలవుతున్న వివిధ యూసీడీ కార్యక్రమాలపై సీఓలు, పీఓలు మరియు ఆర్పీలతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో ముఖ్యంగా చర్చించిన అంశాలు మరియు ఇచ్చిన ఆదేశాలు:

1. ఎస్‌హెచ్‌జీ (ఘఽ+) గ్రూపుల ఏర్పాటు: స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ప్రతి ఆర్పీ నెలాఖరులోగా కనీసం 10 కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

2. బ్యాంక్ లింకేజ్: బ్యాంక్ లింకేజ్ లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఒక్కరూ నెలాఖరులోగా కనీసం రూ.50 లక్షల చొప్పున బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని సూచించారు.

3. స్మైల్ ప్రాజెక్ట్ లో భాగంగా నిరాశ్రయులైన వారిని షెల్టర్ హోం ల చేర్చాలని, సర్కిల్ టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

4. పియమ్ స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు రుణాలు బ్యాంకులతో సంప్రదించి మంజూరు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా యూసీడీ కార్యక్రమాలన్నింటినీ నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం సమయానికి పూర్తి చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన మహిళలకు చేరేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ -- ప్రజలతో నేరుగా ముఖాముఖి, సమస్యల పరిష్కారంపై సమీక్ష

సైబరాబాద్ నవంబర్ 16 జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ గారు వివిధ శాఖల అధిపతులతో కలిసి పాల్గొని, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించారు.



ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 32 ఫిర్యాదులు అందాయి. వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

- టౌన్ ప్లానింగ్: 26
- ఇంజినీరింగ్: 3
- శానిటేషన్: 2
- ఎలక్ట్రికల్: 1

ప్రతి ఫిర్యాదును ప్రత్యేకమైన గ్రీవెన్స్ ఐడీ (+తీఅవఱుఅఎవ ×ణ) మరియు ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేయడం జరిగింది. తద్వారా ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదుల స్థితిగతులను, పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కల్పించబడింది.

ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత శాఖల అధిపతులు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి, నిర్దేశించిన గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను అమలు చేయాలని అధికారులకు సూచించారు.

నవంబర్ 9 నుంచి 4 వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్ నవంబర్ 16 జన తెలంగాణ



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) 09.11.2026 నుండి 05.12.2026 వరకు అన్ని 30 సర్కిళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

ఈ కార్యక్రమం 'ప్రగతి 50 నగరాల' ఫ్రేమ్‌వర్క్ యొక్క కీలక పనితీరు సూచికల (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ఆధారంగా రూపొందించబడింది. ప్రతి వారానికి ఒక అంశం ఉంటుంది, మరియు ప్రతి పనిదినానికి ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక చేయబడింది.

రెండవ వారంలోని 7వ రోజు కార్యాచరణ (16.11.2026): నాలుగు రకాల వ్యర్థాల విభజనపై ఇంటింటికీ అవగాహన కల్పించడం (ఐఈసీ); జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని 30 సర్కిళ్లలో పాఠశాలల్లో ఐఈసీ – పొడి వ్యర్థాల సేకరణ (ఒక్కో సర్కిల్‌కు ఒకటి చొప్పున) నిర్వహించబడింది. కవర్ చేయబడిన గృహాలు – ఇంటింటికీ ఐఈసీ ద్వారా 1116; కవర్ చేయబడిన వాణిజ్య సంస్థలు (సంఖ్య): 556; పొడి వ్యర్థాల సేకరణ పరిధిలోకి వచ్చే పాఠశాలలు (సంఖ్య): 41.

తెలంగాణ ఆర్టీసీ నూతన వీసీ అండ్ ఎండీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్ కుమార్, ఐపీఎస్

హైదరాబాద్ నవంబర్ 16 జన తెలంగాణ



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతన వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ గారు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్‌లో ఆయన బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

బాధ్యతల స్వీకరణ అనంతరం ఎండీ డాక్టర్ అనిల్ కుమార్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) సిహెచ్. వెంకన్న, ఎం. రాజశేఖర్, సాలోమాన్ రాజ్, ఖుష్రో షా ఖాన్, ఏ. శ్రీధర్, ఫైనాన్షియల్ అడ్వైజర్ విజయపుష్ప లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, ఆపరేషన్స్, ప్రయాణికులకు అందుతున్న రవాణా సదుపాయాలు మరియు కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎండీ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి సంస్థను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన నాణ్యమైన ప్రయాణ సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రయాణికుల ఆదరణను మరింత పెంచుకోవాలని, టీమ్ వర్క్‌తో పనిచేసి టీజీఎస్ఆర్టీసీని దేశంలోనే అగ్రగామి రవాణా సంస్థగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సిద్దిపేటలో 2,477 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ

19న సిద్దిపేటలో 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ నవంబర్ 16: జన తెలంగాణ



ఈ నెల 19న సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రజా పాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ అండ అందించడమే లక్ష్యమని తెలిపారు.

సోమవారం సద్దిపేట జిల్లా కేంద్రంలోని నిమ్రా గార్డెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతితో కలిసి సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన 2,477 మంది లబ్ధిదారులకు కొత్త చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

సిద్దిపేట జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 70 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, సిద్దిపేటలో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఈ నెల 19న సిద్దిపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోందని వెల్లడించారు.

రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త పింఛన్లు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, వేముల వీరేశం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ధరిపెల్లి చంద్రం, సిద్దిపేట ఆర్డీవో సదానందం, నంగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్, ఆత్మ చైర్మన్ పూజల గోపికృష్ణ, ఆర్టీఓ కమిటీ సభ్యులు సూర్యవర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 17, 2026

చీఎవీలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాల్సిందే

ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదు?
ప్రతినెల 1నే జీతాలివ్వాలి
సమ్మె కాలానికి వేతనాన్ని పూర్తిగా చెల్లించాలి
లేనిపక్షంలో ఉద్యోగుల పక్షాన ఉద్యమిస్తాం
రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరిక



కరీంనగర్ నవంబర్ 16 జన తెలంగాణ

ఇచ్చిన హామీ ప్రకారం నేషనల్ హెల్త్ మిషన్ లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల సమ్మె కాలంలో నిలిపివేసిన వేతనాన్ని పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యోగుల పక్షాన తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈరోజు పలువురు ఎన్ఎహెచ్ఎం ఉద్యోగ సంఘం జేఎసీ అధ్యక్షులు రమేశ్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు కరీంనగర్ లోని తన నివాసంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం అందించారు.

చీఎవీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగులందరికీ 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లించాలని, జీవో నెం 60ను అమలు చేయడంతోపాటుజీవో నెం.1195 ప్రకారం వేతనాలు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి, ఉద్యోగులందరినీ స్టేట్ హెల్త్ సొసైటీ (ూఎూ) పరిధిలోకి తీసుకురావాలి. ూూూ=ూఎ విధానం ద్వారా జీతాలు చెల్లించాలని విజఝప్తి చేశారు. అట్లాగే ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఎన్ హెచ్ఎం ఉద్యోగులందరికీ పీఆర్సీ ప్రయోజనాలను కల్పించాలని కోరారు. ముఖ్యంగా సమ్మె కాలానికి పూర్తి వేతనాన్ని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజఝప్తి చేశారు. గతంలో ఈ హామీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, 90 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందునే సమ్మెను విరమించామని తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ హెచ్ఎం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆయా ఉద్యోగుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు తదితరులున్నారు.

ఘనంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ ప్రసన్న కుమార్ జన్మదిన వేడుకలు...

బిశుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్



కూకట్పల్లి నవంబర్ 16 జన తెలంగాణ

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గ భవన్ లో, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ గారి నేతృత్వంలో, కూకట్పల్లి నియోజకవర్గం ఎస్సీ విభాగం చైర్మన్ మట్టే ప్రసన్న కుమార్, మరియు వీణ అనిఫ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా బండి రమేష్ ప్రసన్న కుమార్ గారికి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ..

గ కాంగ్రెస్ పార్టీలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి. నియోజకవర్గంలో ఎస్సీలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలి" అని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

మాజీ చైర్మన్ లక్ష్మయ్య, ఏఎంసీ డైరెక్టర్ అస్లం సోఫీ, ఎస్సీ విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీ యాదగిరి, రాజు, మహిళా అధ్యక్షురాలు సంధ్య, రజిని, నవాజ్, వాసు, నజీర్, జమీర్,సల్మాన్, పాషా, రియాన్, డివిజన్ మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

కోదాడ - అనంతగిరి రోడ్డు వెడల్పు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ప్రత్యామ్నాయ మార్గం లేక రైతుల అవస్థలు

వడ్ల సీజన్‌లో 15 కి.మీ చుట్టు తిరిగి కోదాడ వెళ్లాల్సిన దుస్థితి
స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వరి కోతలు అయ్యేంతవరకు పనులు నిలిపేయమని ప్రజలు కోరుతున్నారు





కోదాడ నుంచి అనంతగిరి వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులు రైతులకు శాపంగా మారాయి. పనులు జరుగుతున్న చోట ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా తవ్వకాలు, మట్టి దిబ్బలు, భారీ యంత్రాలు, డ్రైనేజీ పైపులతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. కనీసం ద్విచక్ర వాహనాలు, పాదచారులు వెళ్లేందుకు కూడా వీలు లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.ప్రస్తుతం వడ్ల సీజన్ కావడంతో రైతుల ఇబ్బందులు రెట్టింపయ్యాయి. పండించిన వడ్లను బస్తాల్లో, బోరాల్లో పోసుకొని ట్రాక్టర్లలో కోదాడ మార్కెట్‌కు తరలించాలంటే రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ట్రాక్టర్ వెనక్కి తిరిగి కోదాడ వెళ్లాలంటే శాంతినగర్ మీదుగా సుమారు 15 కిలోమీటర్ల దూరం చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సమయం వృథా కావడంతో పాటు డీజిల్ ఖర్చు, కూలీ ఖర్చు పెరిగి రైతులపై అదనపు భారం పడుతోంది. పనులు జరుగుతున్న చోట కనీసం తాత్కాలిక మట్టి రోడ్డు వేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పై ఉన్నా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రమాదకర పరిస్థితుల్లో రోడ్డు దాటాల్సి వస్తోందని, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాన్ని వెంటనే ఏర్పాటు చేసి రోడ్డు పనులను వేగవంతం చేయాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

తొర్రూరు బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి





తొర్రూరులో ప్రజా సమస్యలపై ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో జరిగినట్లు అవినీతి, అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలి. నిజమైన నిరుపేదలకు అన్యాయం చేసి, అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేయడం దురదృష్టకరం. అర్హులైన పేదలకు ఇళ్లు దక్కకుండా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాం.కమీషన్ల ఆరోపణలపై విచారణ జరిపి, పేద ప్రజలకు న్యాయం చేయాలి. లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.ప్రజా సమస్యలపై గొంతెత్తే నాయకులను అరెస్టులతో అణచివేయాలని చూడటం సరైన పద్ధతి కాదు. రాజకీయ కక్షసాధింపు చర్యలను విడనాడి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న కౌన్సిలర్లు మాడుగుల భవానిలత, బూసాని జయమ్మ, కిన్నెర కవిత,పట్టణ సీనియర్ నాయకులు, రాయిశెట్టి వెంకన్న, మంగళపల్లి అశయ్య, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మాలిక్, పాపయ్యా, వెంకన్న, తదితరులను డిసియంలోకి ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాలను కూడా బేఖాతారు చేస్తున్న ప్రభుత్వ అధికారులు



సివిల్ కోర్టు అధికారాలు వున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కొన్ని రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా పర్యటనకు వచ్చి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి అన్ని శాఖల ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులను సమీక్ష చేసి జిల్లా స్థాయి అధికారులకు అవసరమగు ఆదేశాలు ఇచ్చారు దానితో పాటుగా జాతీయ ఎస్టీ కమిషన్ అధికారిక లేఖను ఇచ్చి వెళ్లారు ఈ లేకపైలో తెలిపిన సమస్యను నెల రోజుల గడువులోపు పరిస్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం ఇచ్చి వెళ్లన నెల రోజులు గడుస్తున్నప్పటికీ సంభందిత అధికారులు ఈ విషయంలో ఎలాంటి విచారణ చేయకపోగా కనీసం స్పందించడం లేదని గిరిజన సంఘాల నాయకులు నీరసన వ్యక్తం చేస్తున్నారు.నిజామాబాద్ ఆర్ డి ఓ కానీ నవీపేట్ ఎమ్మార్వో కానీఈ విషయమై స్పందించడం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని సంప్రదించగా నవీపేట్ తహసీల్దార్ నుండి ఎలాంటి విచారణ లేఖ అందలేదని తెలియజేశారని పేర్కొన్నారుఈ విషయమై జిల్లా కలెక్టర్ సంభందిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్యనుపరిష్కరించాలని నవీపేట్ మండల మాన్ సింగ్ తాండా వాసులు ఏ ఐ బి యస్ యస్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు నంగారభేరి లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

సుల్తాన్‌పూర్ లో వైభవంగా కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు నవంబర్ 16 దిన తెలంగాణ

అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ దేవస్థానాల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ మహోత్సవానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివార్ల ఆశీస్సులు పొందారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ఫిల్లింగ్ స్టేషన్లను పరిశీలించిన జలమండలి జేఎండీ

హైదరాబాద్ నవంబర్ 16 జన తెలంగాణ

దుర్గం చెరువు, ఖాజాగూడ ఎస్టీపీల్లో జేఎండీ మయాంక్ మిట్టల్ తనిఖీలు
గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సరఫరా రికార్డులు, ఫ్లో మీటర్ల పరిశీలన
శుద్ధి చేసిన నీటి సరఫరా పరిమాణాన్ని పెంచాలని అధికారులకు ఆదేశం
డిజిటల్ బోర్డుల్లో నీటి నాణ్యతా ప్రమాణాల పరిశీలన



జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సోమవారం దుర్గం చెరువు, ఖాజాగూడ మురుగునీటి శుద్ధి కేంద్రాలను (ఎస్టీపీలు) సందర్శించి, గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ఫిల్లింగ్ స్టేషన్ల నిర్వహణను పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన నీటి పరిమాణం, ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఫిల్లింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఫ్లో మీటర్ల పనితీరును పరిశీలించి, శుద్ధి చేసిన నీటి సరఫరా పరిమాణాన్ని మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు.

దుర్గం చెరువు ఎస్టీపీలో ఏర్పాటు చేసిన డిజిటల్ డిస్‌ప్లే బోర్డులో ప్రదర్శిస్తున్న శుద్ధి జలాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

తాగునీటి సంరక్షణలో భాగంగా నిర్మాణాలు, గార్డెనింగ్, ఇతర తాగేతర అవసరాలకు గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.

మహిళా భద్రత విభాగం డీజీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సౌమ్య మిశ్రా

హైదరాబాద్, నవంబర్ 16: జన తెలంగాణ



తెలంగాణ మహిళా భద్రత విభాగం (ఉమెన్ సేఫ్టీ వింగ్) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా డాక్టర్ సౌమ్య మిశ్రా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో ఉన్న మహిళా భద్రత విభాగం కార్యాలయంలో సోమవారం ప్రస్తుత డీజీ చారు సిన్హా నుంచి ఆమె బాధ్యతలు చేపట్టారు.

1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారిణి అయిన డాక్టర్ సౌమ్య మిశ్రా.. మహిళలు, బాలికల భద్రత, రక్షణ, సాధికారతకు సంబంధించి రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాలకు నాయకత్వం వహించనున్నారు.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, బాధితులకు రక్షణ కల్పించడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై మహిళా భద్రత విభాగం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. ప్రజలకు చేరువగా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వివిధ ప్రభుత్వ విభాగాలు, సంబంధిత సంస్థల సమన్వయంతో మహిళల భద్రతకు చర్యలు చేపడుతోంది.

మహిళలు, చిన్నారులకు సురక్షితమైన, సమానత్వంతో కూడిన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ విభాగం పనిచేస్తోంది. లింగ వివక్ష, మహిళలపై హింస వంటి సమస్యల నివారణకు ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత, లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించడంపై కూడా ప్రత్యేక దృష్టి పెడుతోంది.

డాక్టర్ సౌమ్య మిశ్రా నాయకత్వంలో ఇప్పటికే అమలవుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రజల్లోకి భద్రతా కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లేందుకు మహిళా భద్రత విభాగం కృషి చేయనుంది. మహిళలు, చిన్నారులు గౌరవంగా, భద్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే సమాజ నిర్మాణానికి తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు

నూతన పెన్షన్‌దారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

హైదరాబాద్ నవంబర్ 16 జన తెలంగాణ



దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ గార్డెన్స్‌లో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని నూతన పెన్షన్‌దారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీపీఓ రేవంత్, మండల అధ్యక్షులు హరికృష్ణ, సర్పంచ్ పొన్నెటి బాలాజీ, ఎమ్మార్వో సునీల్ రెడ్డి, ఎంపీడీఓ, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 17, 2026

సగరుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సగర సంఘాల శాంతియుత నిరసన దీక్ష కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత





సగర కులస్తుల చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సగర సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సగర సంఘాల నాయకులు, సభ్యులు శాంతియుత నిరసన దీక్ష చేపట్టారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటరమణ సగర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

సగర సంఘాల ప్రధాన డిమాండ్లు:

సగరులను బీసీ-డీ (దీజ-ణ) నుంచి బీసీ-ఏ (దీజ-ూా) గ్రూపులోకి మార్చాలి.

సగర ఫెడరేషన్‌ను సగర కార్పొరేషన్‌గా మార్చి, తక్షణమే పాలక మండలిని నియమించాలి.

జీఓ నంబర్ 59ను సవరించి ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో సగరులకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి.

సగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కార్డులు జారీ చేయడంతో పాటు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి.

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి సుర జయమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డిండి శేఖర్ సగర, మల్కాజిగిరి సగర సంఘం అధ్యక్షులు కల్లెట్ల చందు సగర, నంద్యాల కృష్ణ సాగర్, రెవల్లి పుల్లయ్య సగర, ఎల్లగపల్లి చంద్రశేఖర్ సగర పాల్గొన్నారు.

నాగారం సగర సంఘం నుంచి: అధ్యక్షులు క్యాసాని గురుప్రసాద్, ప్రధాన కార్యదర్శి వేముల చెన్నయ్య సగర, కోశాధికారి వడ్వట్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బాసని వెంకటేష్ సగర, మోడల దేవేందర్ సాగర్, జాయింట్ సెక్రటరీ తాతోళ్ల రాము సాగర్, కార్యనిర్వాహక కార్యదర్శులు తాతోళ్ల నవీన్ సాగర్, బాసని శ్రీనివాస్ సాగర్, కార్యవర్గ సభ్యులు ముత్యాల మహేష్ సగర, ఉప్పరి భగవంతు, కొమ్ముల నరసింహ సగర, రోషనప్ప, సుగూరు అక్షయ్ సగర, వడ్వట్ శంకర్, భాను సగర పాల్గొన్నారు.

మూసాపేట సగర సంఘం నుంచి: అధ్యక్షులు మోడల శ్రీనివాసులు సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల రవి సగర, కోశాధికారి మన్యం సగర, గౌరవ సలహాదారులు ఆవుల ఓంనారాయణ సగర, డిండి లోకేష్ సగర, ఉపాధ్యక్షులు ఏ. రాజు సగర, యువజన విభాగం కార్యదర్శి ఎం. సురేష్ సగర, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డపార లావణ్య, ఉపాధ్యక్షురాలు గడ్డపార పద్మ, జాయింట్ సెక్రటరీ మోడల చంద్రకళ, కార్యవర్గ సభ్యులు చిలుక వెంకటేష్ సగర, పి. కురుమూర్తి సగర పాల్గొన్నారు.

కాప్రా సగర సంఘం నుంచి: అధ్యక్షులు సోలిపురం సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి పెద్దబూది తిరుమల స్వామి, కోశాధికారి పెద్దబూది శ్రీహరి సగర, ఉపాధ్యక్షులు దేశెట్టి వెంకటేష్ సగర, కార్యవర్గ సభ్యులు వేముల తిరుపతయ్య సగర తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు గ్రహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న. మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు.



మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో నాగమ్మ మరియు రాధికల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు హాజరై వాకిటి వారి కానుకను అందజేసి శు భాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ వాకిటి శ్రీహరి లలితమ్మ. దంపతులు..

ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్మన్ మున్సిపాలిటీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

16వ వార్డులో 16 మందికి పెన్షన్లు మంజూరు...

పత్రాలు అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన పెన్షన్లలో భాగంగా 16 మందికి వివిధ పెన్షన్లు మంజూరయ్యాయని, ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి వాకిటి లలితమ్మ దంపతుల చేతుల మీదుగా పెన్షన్ పత్రాలను అందజేశామని స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని తెలిపారు. సోమవారం రోజు ద్వారక ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పత్రాలను అందజేయగా.. మంత్రి నివాసంలో వారిని ప్రత్యేకంగా కలుసుకొని పెన్షన్ అందుకున్న వారు ధన్యవాదాలు తెలిపారు. సుమారు దశాబ్ద కాలంగా పెన్షన్ల కోసం ఎదురుచూసామని, కాంగ్రెస్ సహాయం లో తమకు పెన్షన్లు అందడం తమకు ఆనందంగా ఉందని లబ్ధిదారులు తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మక్తల్ మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అలుకూరి రవికుమార్, కల్లూరి గోవర్ధన్, వార్డ్ ఆఫీసర్ విష్ణప్ప, వినయ్ కుమార్,స్థానిక నాయకులు , ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు..

684 టన్నుల ఏకశిలతో భారీ నందీశ్వర విగ్రహ నిర్మాణానికి శ్రీకారం.. రూ.9 కోట్లతో మహాక్రతువు

ఫసల్‌వాదిలో నందీశ్వర విగ్రహ శిలా పనులు ప్రారంభించిన జగ్గారెడ్డి, నిర్మల





సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ప్రాంగణంలో మరో అద్భుత ఆధ్యాత్మిక నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో సుమారు రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన భారీ సువర్ణ శృంగ నందీశ్వర స్వామి ఏకశిలా విగ్రహ నిర్మాణ పనులను సోమవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ ఏకశిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శిలా పనులకు లాంఛనంగా శ్రీకారంచుట్టారు.ప్రపంచంలోనే అతిపెద్దదిగా పేర్కొంటున్న ఈ నందీశ్వర స్వామి విగ్రహ నిర్మాణం కోసం సంగారెడ్డి సమీపంలోని ఎర్రనూర్ గుట్టల నుంచి 684 టన్నుల బరువున్న భారీ ఏకశిలను సేకరించారు. 32 అడుగుల పొడవు, 19.5 అడుగుల ఎత్తు, 14 అడుగుల వెడల్పు కలిగిన ఈ భారీ శిలతో నందీశ్వర స్వామి విగ్రహాన్నిరూపొందించనున్నారు. ఈ ఏకశిలను 284 చక్రాలు కలిగిన ప్రత్యేక భారీ వాహనం ద్వారా త్వరలో ఫసల్‌వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠానికి తరలించనున్నారు. అరుదైన శ్రీ కైలాస ప్రస్తార మహామేరు నిర్మాణంలో భాగంగా ఈ విగ్రహాన్ని రూపొందిస్తుండటం విశేషం.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మహేశ్వర శర్మ సిద్ధాంతి చేపట్టిన ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం సంగారెడ్డి ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. ఇంతటి భారీ నందీశ్వర స్వామి విగ్రహాన్ని నిర్మించాలనే సంకల్పం అభినందనీయమని, దీని వెనుక మహేశ్వర శర్మ సిద్ధాంతి ఎంతో కృషి, పట్టుదల, ఆధ్యాత్మిక నిబద్ధత ఉన్నాయని కొనియాడారు.

ఈ మహాక్రతువులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. ఇంతటి గొప్ప ఆధ్యాత్మిక నిర్మాణం విజయవంతంగా పూర్తికావాలంటే ప్రజలు, భక్తులు, దాతల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఆర్థికంగా ఎవరికి తోచినంత వారు స్వచ్ఛందంగా సహాయం అందించి ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. తాను కూడా వ్యక్తిగతంగా తనవంతు సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమంలో భాగం అవుతానని ప్రకటించారు.

అదేవిధంగా విద్యాపీఠం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణం పూర్తయితే ఫసల్‌వాది దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతకుముందు మహేశ్వర శర్మ సిద్ధాంతి నందీశ్వర స్వామి విగ్రహ నిర్మాణ విశిష్టతతో పాటు శ్రీ కైలాస ప్రస్తార మహామేరు ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, పలువురు కాంగ్రెస్ నాయకులు, విద్యాపీఠ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎంతో గొప్పది

పాత్రికేయులతో కలిసి 1628వ మొక్కను నాటిన వనజీవి విశ్వామిత్ర చౌహాన్



ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎంతో గొప్పదని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి పాత్రికేయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆదివారం కొత్తగూడెం బస్టాండ్ ఆవరణలో వనజీవి విశ్వామిత్ర చౌహాన్ ఆధ్వర్యంలో పాత్రికేయులతో కలిసి మొక్క నాటారు.

ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతిరోజూ మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ కృషి అభినందనీయమని, పత్రికా దినోత్సవం సందర్భంగా బస్టాండ్‌లో మొక్క నాటడం ఆనందంగా ఉందన్నారు.

అనంతరం వనజీవి విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రజల ముందుంచే పాత్రికేయుల సేవలు మరువలేనివని అన్నారు. వాక్ ఫర్ ట్రీస్ యజ్ఞంలో భాగంగా తన 1628వ మొక్కను నాటినట్లు తెలిపారు. మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కల్లోజీ శ్రీనివాస్, వీరు నాయక్, వట్టికొండ రవి, జోగం తారక రామారావు, బీర రవి, జేబీ బాలు, జబ్బార్, రాందాస్, ఇంగ్లీష్ బాలు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగ్గారెడ్డి దంపతులకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన రమేష్ పటేల్ దంపతులు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి దంపతులకు కాబోయే వియ్యంకుడు రమేష్ పటేల్ దంపతులు ఆదివారం వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో ఉన్న జగ్గారెడ్డి స్వగృహానికి విచ్చేసిన రమేష్ పటేల్ దంపతులు సంప్రదాయబద్ధంగా శాలువాలతో జగ్గారెడ్డి దంపతులను సత్కరించి, స్వీట్లు అందజేసి వివాహ వేడుకకు ఆహ్వానించారు. జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి దంపతుల కుమారుడు భరత్ సాయి రెడ్డి, రమేష్ పటేల్ దంపతుల కుమార్తె పాలక్ పటేల్ వివాహం ఈ నెల 25న సంగారెడ్డి పట్టణంలోని గంజ్ మైదాన్‌లో వైభవంగా జరగనుంది. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాల సభ్యులు వివాహ ఏర్పాట్లు, ఆహ్వాన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో కాబోయే వధూవరులు భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్‌తో పాటు జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి, ఇరు కుటుంబాలకు చెందిన ఇతర సభ్యులు పాల్గొన్నారు.

తిరువూరులో వైష్ణవి హాస్పిటల్ డాక్టర్ల ఘాతుకం - హాస్పటల్ ఎదుట మృతదేహంతో ఆందోళన

డెలివరీ ఆపరేషన్ అనంతరం ఆపరేషన్ వికటించిన తరువాత! విజయవాడ ఆస్పత్రికి తరలింపు- ఆపరేషన్ సరిగ్గా చేయలేదని తేల్చి చెప్పిన! విజయవాడ డాక్టర్స్ - వైష్ణవి హాస్పటల్ డాక్టర్స్ పై కుటుంబ సభ్యుల తీవ్ర ఆరోపణలు! జర్నలిస్టుల సాక్షిగా - తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో! మృతురాలు ప్రాణము ఖరీదు 6- లక్షలు వెలకట్టిన తిరువూరు వైష్ణవి ఆస్పత్రి డాక్టర్స్!



ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు

తిరువూరు పట్టణంలోని వైష్ణవి హాస్పిటల్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

డెలివరీ కోసం విసన్నపేట మండలం నూతిపాడు గ్రామానికి చెందిన మన్యం నాగలక్ష్మి 22, ఏళ్ల యువతి ని కుటుంబీకులు ఆసుపత్రిలో చేర్చినారు.

ఆ సమయంలో వైద్యులు డెలివరీ కోసం ఆపరేషన్ నిర్వహించగా ఆడపిల్లకి జన్మనిచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు అయితే ఆపరేషన్ అనంతరం నాగలక్ష్మి కి లేట్ లైట్స్ పడిపోయాయని డాక్టర్లు తెలిపినట్లు సమాచారం ఆపరేషన్ సమయంలోనే నాగలక్ష్మి కి మత్తు ఎక్కలేదని పోయినసారి ఆపరేషన్ కంటే ఈసారి ఆపరేషన్ తికమకగా తేడాగా చేశారని బాధితురాలు వాళ్ళ బంధువులతో చెప్పినట్లు కూడా ఆరోపణలు లేకపోలేదు.

అప్పటికే నాగలక్ష్మి కి ఒంట్లో నాన్న రకాలుగా తేడాలు వస్తున్నట్లు నాగలక్ష్మి బంధువులకు తెలుపుతున్నట్లు సమాచారం అప్పటికే నాగలక్ష్మి కి ఇన్ఫెక్షన్ సోకినట్లు కూడా వారు చెబుతున్నారు.

ఆపరేషన్ వికటించిన తరువాత

మరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వైద్యులు తెలిపారని మృతురాలు నాగమణి బంధువులు ఆరోపిస్తున్నారు.

అంతేకాకుండా తమకు వైద్య రిపోర్టులు సైతం అందించకుండా ఆస్పత్రి నుంచి పంపించేందుకు ప్రయత్నించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

విజయవాడ వెళ్లే నమయంలో ప్రాణాపాయం ఉన్న పేషెంట్ కి ఒక్క డాక్టర్ కూడా లేకుండా అంబులెన్స్ లో పంపించారని అక్కడికి వెళ్లిన తర్వాత అక్కడ డాక్టర్స్ ఆపరేషన్ లోనే లోపం ఉందని సరైన రీతులు ఆపరేషన్ జరగలేదని ఇన్ఫెక్షన్ సోకిందని తెలిపిన విజయవాడ డాక్టర్స్.

కొద్దిసేపటికి మృతి చెందిన నాగ లక్ష్మి బాడీని తిరువూరు వైష్ణవి తీసుకువచ్చి ముత్తురాలు కుటుంబ సభ్యులు,నూతిపాడు గ్రామస్థులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగిన గ్రామస్తులు కుటుంబీకులు.

చివరికి కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు వచ్చి 6, లక్షలకు సెటిల్మెంట్ చేశారని

బాధితులు తెలిపారు.

మరికొన్ని నిజాలు మరోచంచికలో





RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 17, 2026

కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 కుటుంబాలు.

- పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న కుటుంబాలు.

గుండాల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు ఆ పార్టీని వీడి పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో, పార్టీ నాయకత్వం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాల పట్ల



ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, గౌరవం ఉంటుందని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 కుటుంబాలకు పార్టీ తరఫున స్వాగతం పలుకుతూ, రానున్న రోజుల్లో గుండాల మండలంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ.

పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 135 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రెండో జత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు అందించడం వల్ల పాఠశాలకు ప్రతిరోజూ పరిశుభ్రమైన



దుస్తులతో హాజరయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఏకరూప దుస్తులు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల పట్ల మరింత ఆసక్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి సువర్ణ, కేశవరావు, రాంబాబు. బి, పాఠశాల విద్యా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.

వెల్దండ నవంబర్ 15

వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు సోమవారం ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులకు నూతన పింఛన్లు అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆయన



పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి వల్లే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్లు అందుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ కొయ్యల పుల్లయ్య, వార్డు సభ్యులు మల్లీశ్వరి రంగనాథం, కిష్టల్, వాణి పురుషోత్తం, కొండల్, మానస రాజు,మంజుల శ్రీనివాస్, కవిత రమేష్, వెంకటేష్, దేవేందర్, రమేష్ ,శేఖర్, రవీందర్ , సీనియర్ నాయకులు మండలమోని కృష్ణ, ఎండి రషీద్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య, తిరుపతి రెడ్డి, ఈదులపల్లి శ్రీను, రేవల్లి రాజు, మట్ట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాపాకలో జనసేన పార్టీలోకి పిచ్చుకల రవికుమార్ దంపతుల చేరిక



స్థానిక మండలంలోని రాపాక గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. స్థానికంగా వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ తగిలిందని స్థానికులు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో, ఆ గ్రామానికి చెందిన పిచ్చుకల రవికుమార్ మరియు ఆయన సతీమణి జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై ప్రజాసేవ లక్ష్యంతో పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ చేరికతో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో తమకు సానుకూల ఫలితాలు వస్తాయని స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కూటమి కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

నన్ను ఓటేసి గెలిపించండి19 వ వార్డు అభివృద్ధికై ప్రాణాలు అర్పిస్తా.



19 వ వార్డు మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిల్ అభ్యర్థిగా నన్ను బలపరిచిన మా ప్రియతమ నాయకులు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల నాయకుడు పేదల ఆశాజ్యోతి అయినటువంటి మన గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ వెనిగండ్ల రాము గారికి మరియు ఇతర నాయకులకు నా పాదాభివందనములు. వారు నాపై ఉంచిన నమ్మకమునకు శిరస్సు వహించి 19వ వార్డు వారి నాయకత్వంలో నేను అభివృద్ధి చేస్తానని సమస్యలన్నిటిని వారి నాయకత్వంలో 19వ వార్డు అభివృద్ధి కొరకై నిరంతము కృషి చేస్తానని 19వ వార్డు టిడిపి మరియు కూటమి బలపరిచిన కౌన్సిల్ అభ్యర్థి వేసపోగు మని తన భర్త వేసపోగు ఇమ్మానుయేల్ తెలియపరచి ఉన్నారు.

కొప్పుల రామ్మూర్తి ని పరామర్శించిన పిఆర్కే



పల్నాడు జిల్లా మాచర్ల మండలం లోని తాళ్ళపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కొప్పుల రామ్మూర్తి అనారోగ్యం తో ఉన్నాడనే విషయం తెలుసుకున్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

లేబర్ కార్డుల జారీలో వందల కోట్ల స్కాం



రాజన్న సిరిసిల్ల జిల్లాలో లేబర్ కార్డుల జారీ ప్రక్రియలో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ఆరోపించారు

సోమవారం సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా స్థితిమంతులైన వ్యక్తులకు ఇతర వృత్తులు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి సైతం లేబర్ కార్డులు జారీ చేస్తున్నారని విమర్శించారు నిజమైన పేద కార్మికులకు అర్హులైన కూలీలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు అనర్హుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు లేబర్ కార్డుల జారీ నుంచి వాటి ఆధారంగా అందుతున్న సంక్షేమ పథకాల వరకు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని లేబర్ కార్డులు జారీ చేశారు వాటిలో అర్హులు ఎంతమంది అనర్హులు ఎంతమంది ప్రభుత్వానికి సంబంధించిన నిధులు ఎంతమేర దుర్వినియోగమయ్యాయి అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు

ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన అధికారులు మధ్యవర్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

భూమి ఉంది.. వాహనం ఉందని పెన్షన్లు తొలగించడం సరికాదు

అర్హులైన వృద్ధులందరికీ ఆసరా పెన్షన్లు అందించాలి: లాయక్ అలీ



వికలాంగులు, వితంతువులతో పాటు అర్హులైన వృద్ధులందరికీ ప్రభుత్వం ఆసరా(చెయూత) పెన్షన్లు అందించాలని జిల్లా బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు లాయక్ అలీ ప్రభుత్వాన్ని కోరారు.

కేవలం భూమి ఉందని, వాహనం ఉందని కారణాలు చూపిస్తూ అర్హులైన వృద్ధుల పెన్షన్లను తొలగించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. భూమి ఉన్నంత మాత్రాన ఆర్థికంగా ఆదాయం ఉన్నట్లు కాదని, వాహనం కలిగి ఉన్నంత మాత్రాన ఆర్థిక స్థోమత ఉన్నట్లు భావించడం సరికాదని అన్నారు.

వృద్ధాప్యంలో అనేక ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పెన్షన్ ఎంతో కీలకమైన ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. పెన్షన్ల తొలగింపులో పారదర్శకత పాటించాలని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

అర్హత కలిగిన వృద్ధులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం పునఃపరిశీలన చేసి, అర్హులైన వారందరికీ పెన్షన్లు పునరుద్ధరించి అందించాలని లాయక్ అలీ విజ్ఞప్తి చేశారు.

ప్రజావాణిలో పల్లిమక్త పాఠశాల సమస్యలు





బాలల ప్రత్యేక ప్రజావాణిలో పల్లిమక్త పాఠశాల సమస్యలు విన్నవించిన సర్పంచ్
6 కొత్త గదులు నూతన వంట గది మంజూరు చేయాలని వినతి సత్వరం మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ

బాలల ప్రత్యేక ప్రజావాణి సందర్భంగా పల్లిమక్త గ్రామ సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్ వార్డు మెంబర్లు జాగీరు ఆనందం మోకనపల్లి బాలరాజు తల్లిదండ్రులు మీనయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ 10 మంది విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ కు వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా పాఠశాలలో ప్రస్తుతం 93 మంది విద్యార్థులు చదువుతున్నారని వారికి సరిపడా తరగతి గదులు లేవని తెలియజేశారు ఉన్న 3 గదులలో 2 గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని తొలగించి వాటి స్థానంలో 6 కొత్త గదులను మంజూరు చేయాలని కోరారు

అలాగే పాఠశాలలోని వంట గది కూడా పూర్తిగా శిథిలావస్థలో ఉందని దాని స్థానంలో నూతన వంట గదిని మంజూరు చేయాలని విన్నవించారు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని తొందరగా మంజూరు చేయాలని సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ కలెక్టర్ గారిని కోరారు.

మహిళా భక్తులు దుస్తులు మార్చుకొనే అవకాశం కల్పించిన పురోహిత సంఘం.

భద్రాచలం దివ్య క్షేత్రంలో ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు పుణ్య గోదావరిలో స్నానాలు ఆచరిస్తుంటారు. వీరిలో మహిళా భక్తులు కూడా అధికంగానే ఉంటారు. గోదావరి నదీ లో స్నానాలు చేసిన మహిళా భక్తులకు దుస్తులు మార్చుకొనుటకు తగు సౌకర్యం లేకపోవడంతో మహిళాభక్తులు ఇబ్బందులు పడుతుంటారు.ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో భక్తుల రాక అధికంగానే ఉంటుంది వీరిలో మహిళా భక్తులకు దుస్తులు మార్చుకునే వసతి తగు విధంగా లేక పోవడంతో మహిళా భక్తులఇబ్బంది అధికంగానే ఉన్నది.భక్తుల ద్వారా వస్తున్న ఆదాయంతో జీవనోపాధి చేస్తున్నందున మహిళా భక్తు లు దుస్తులు మార్చు కునేందుకు వీలుగా తగు సౌకర్యం కల్పించినట్లు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావజ్జల రవికుమార్, పురోహిత సంఘం వారుతెలిపారు.

పురోహితులు

స్నాన ఘట్టాల వద్ద ఉన్నకళ్యాణకట్ట సమీపంలో మహిళలు దుస్తులు మార్చుకునే సౌకర్యం పురోహితులుఏర్పాటు చేశారు.





RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

గిరిజన రైతు పొలం మీదుగా వరి చేను సాగు చేసి శీనుమల్లేష్.ఇప్పుడు దాయాదుల పంటపై కన్ను

రక్షణ కల్పించాలని త్వరలో ప్రజావాణిలో కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు

కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని కురుమిద్ద గ్రామం లో కోర్టు విచారణలో ఉన్న కుటుంబ వారసత్వపు భూవివాదాన్ని అడ్డుపెట్టుకుని,శీను,మల్లేష్, వారి బామ్మర్ది కలిసి పథకం ప్రకారం తమ పత్తి పంటను నాశనంచేసేందుకు కుట్ర పన్నుతున్నారని దాయాదులు సుల్తాన్, భాస్కర్,సాయి,బాలస్వామి, వెంకటయ్య తీవ్రస్థాయిలో ఆరోపించారు. కల్వకుర్తి పట్టణ పరిధిలోని కుర్మిద్ద గ్రామంలోని సర్వే నెంబర్ 140, 136/ఆ/ఆఇ1 భూ వివాదంపై ఇటీవలపత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వచ్చిన ఏకపక్ష కథనాలను వారు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

పత్తి పంటనుతొక్కించేందుకే తప్పుడు ప్రచారం!అసలు విషయాన్ని కప్పిపుచ్చి శీను, మల్లేష్ వర్గంసానుభూతినాటకానికి

తెరలేపిందనివారువిమర్శించారు.ఆ భూమిలో వరి పంట సాగు చేసినప్పుడు, పక్కనే ఉన్న గిరిజన రైతు పొలం మీదుగా రాకపోకలు సాగిస్తూపంటనుపండించారు.కానీ ఇప్పుడు వరి కోత సమయానికి కావాలనే మమ్మల్ని ఆర్థికంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో, మేము ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పత్తి పంట పైనుంచి దౌర్జన్యంగా వరి కోత మిషన్‌ను తీసుకెళ్లి పంటను నాశనం చేయాలని చూస్తున్నారూ అని సుల్తాన్,

భాస్కర్,సాయి,బాలస్వామివెంకటయ్య ఆవేదన వ్యక్తం





చేశారు.తమ పత్తి పంట పైనుంచి సొంత పొలంలోకి దౌర్జన్యంగాదారిచేసుకోవడానికే ముందుగా కోర్టులో కేసు వేసి,ఆ తర్వాత మీడియా మిత్రులద్వారాతమకుటుంబ పరువు తీసేలా తప్పుడు వార్తలు వేయిస్తున్నారని ధ్వజమెత్తారు.తామేదో వరి చేను కోయనివ్వకుండా అడ్డుకుంటున్నామని,దాడులుచేస్తున్నామంటూసృష్టించిన కథనాల్లో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద అసత్య ప్రచారాలా?ఇది ఐదుగురుఅన్నదమ్ముల కుమారులమధ్యనడుస్తున్న వారసత్వపుభూవివాదమని,ప్రస్తుతందీనిపైన్యాయస్థానంలో కేసు విచారణలో ఉందని వారు గుర్తు చేశారు. కోర్టు తీర్పు రాకముందే “నా సొంత పొలం” అంటూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ప్లకార్డులు పట్టుకుని పచ్చి అబద్ధాలు ప్రచారం చేయడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఆర్థిక బలంతో ఒకే వర్గం వివరణను మాత్రమే తీసుకుని పత్రికల్లో రాయించారని ఆరోపించారు.

అధికారులు, మాజీ సర్పంచ్‌పై నిందలు సరికాదు,కోర్టు పరిధిలో ఉన్న సివిల్ వివాదాలలో పోలీసులు, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోకూడదనే నిబంధన ప్రకారమే కల్వకుర్తి ఎస్సై కురుమూర్తి, రెవెన్యూ యంత్రాంగం వ్యవహరిస్తున్నాయని తెలిపారు. నిబంధనల మేరకు నడుచుకుంటున్న అధికారులను, వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని చూస్తున్న కురుమిద్ద మాజీ సర్పంచ్ పుట్ట శేఖర్‌ను లక్ష్యంగా చేసుకుని నిందలు వేయడం సరికాదన్నారు. మీడియా ప్రతినిధులు సైతం కోర్టు పత్రాలను, ఇరువర్గాల వాదనలను పరిశీలించి నిజానిజాలు రాయాలని కోరారు.ప్రజావాణిలో కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్తాం శీను, మల్లేష్ ఇద్దరి నుండి తమ కుటుంబాలకు ప్రాణహాని ఉందని సుల్తాన్, భాస్కర్, సాయి, బాలస్వామి, వెంకటయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమ పంటకు, కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరుతూ త్వరలోనే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు వారు వెల్లడించారు.

పిల్లర్లకే పరిమితమైన పంచాయతీ భవనాలు.

- సీతారాంపురం, గడ్డంపల్లి , ఉప్పాక గ్రామాల్లో ఆగిపోయిన పంచాయతీ భవనాలు .

- తాత్కాలిక భవనాల్లోనే పాలన.. ఇబ్బందుల్లో ప్రజాప్రతినిధులు ,ప్రజలు.

పినపాక మండల పరిధిలోని సీతారాంపురం, ఉప్పాక గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు ఏళ్లు గడుస్తున్నా పిల్లర్లకే పరిమితమయ్యాయి. నూతన భవనాలు లేకపోవడంతో గ్రామాల్లో పరిపాలన సాగించడం అత్యంత ఇబ్బందికరంగా మారిందని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?పంచాయతీ భవనాల అరకొర నిర్మాణాలపై పలు ప్రముఖ పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారుల్లో ఏలాంటి చలనం రాకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భవనాలు లేకపోవడంతో గ్రామసభలు, ప్రజాప్రతినిధుల సమావేశాలు, ఇతర పరిపాలనా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడానికి తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం అరకొర వసతులు ఉన్న తాత్కాలిక భవనాల్లోనే పంచాయతీ కార్యకలాపాలు





నెట్టుకొస్తున్నారు.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. సర్కారుకు చెడ్డపేరు:

?భవనాల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోవడానికి కాంట్రాక్టర్ల నిర్లక్ష్య వైఖరే స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. పనులు సకాలంలో పూర్తి చేయకుండా వదిలేయడం వల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా చెడ్డపేరు వచ్చే పరిస్థితి ఏర్పడిందని భావిస్తున్నారు.?సొంత భవనాలు లేకపోవడం వల్ల పరిపాలన ముందుకు సాగడం లేదని సీతారాంపురం సర్పంచ్ సనప అనిత, ఉప్పాక సర్పంచ్ మట్ట బాబురావు,గడ్డంపల్లి సర్పంచ్ పడిగ కల్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం సమావేశాలు ఏర్పాటు చేయాలన్నా స్థలం లేక అవస్థలు పడుతున్నామని తెలిపారు.

?ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. మండల అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోని పంచాయతీ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని కోరుతున్నారు. సీతారాంపురం, ఉప్పాక పంచాయతీ భవన నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ దశదిన కర్మకు హాజరైన టీపీసీసీ సోషల్ మీడియా బృందం

ఎంపీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీపీసీసీ సోషల్ మీడియా నాయకులు

భువనగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి నానమ్మ స్వర్గీయ శ్రీమతి రంగనాయకమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఏం.పి చమల కిరణ్ కుమార్ రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో టీపీసీసీ సోషల్ మీడియా బృందం సభ్యులు తమ మిత్రులతో కలిసి హాజరై స్వర్గీయ రంగనాయకమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని



భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని వారి తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న నానమ్మ రంగనాయకమ్మ గారి మరణం తీరని లోటని ఆమె లేని లోటు కుటుంబ సభ్యులకు ఎప్పటికీ భర్తీ కానిదని పేర్కొంటూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా బృందం నాయకులు మాట్లాడుతూ కుటుంబంలో పెద్దల స్థానం వెలకట్టలేనిదని వారు అందించే ప్రేమ ఆప్యాయతలు ఆశీస్సులు జీవితాంతం మనకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. స్వర్గీయ రంగనాయకమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ కష్ట సమయంలో ఎంపీ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం మనశ్శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

కష్టసమయంలో ఎంపీ కుటుంబ సభ్యులను కలిసి వారి బాధలో భాగస్వాములవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని టీపీసీసీ సోషల్ మీడియా బృందం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బృందం సభ్యులు మిత్రులు మరోసారి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

18న మంత్రి సీతక్కగారి రాక



ఈనెల18 బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నూతన పింఛన్ల పంపిణీ కోసం రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముడిగా వీరభద్ర పోతయ్య తెలిపారు. గంగారం మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు ముడిగా వీరభద్ర పోతయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ బుధవారం రోజున మంత్రివర్యులు సీతక్క గంగారం మండలానికి వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి పర్యటన ఏర్పాట్లపై మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమావేశంలో విస్తృతంగా చర్చించామని అధ్యక్షురాలు పేర్కొన్నారు. మండలానికి అవసరమైన నూతన అభివృద్ధి పనులపై కూడా చర్చించి. వాటిని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు సర్పంచులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితోనే సాధ్యం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రతి కుటుంబానికి భరోసా



వెల్దండ: నియోజకవర్గ అభివృద్ధితోపాటు గ్రామాలు, తండాల అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంతోనే సాధ్యమవుతోందని సర్పంచ్ మమత లక్ష్మణస్వామి, నారాయణరెడ్డి యువసేన నాయకులు జర్పుల శ్రీనునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఐమాక్స్ లైట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేపట్టడంతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఎంతో భరోసా కల్పించనుందని వారు అన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా ఆపద ఎదురైనప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకం ఉపయోగపడుతుందని . ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

హైదరాబాద్--తిరుపతి హైవే పనులను పరిశీలించిన జైపాల్ యాదవ్ గారు



హైదరాబాద్ నుంచి తిరుపతికి కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ మీదుగా నిర్మాణం చేపడుతున్న జాతీయ రహదారి పనులను నేడు కల్వకుర్తి కొత్త గేట్ సమీపంలో మాజీ శాసనసభ్యులు, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్ గారు పరిశీలించారు.

ఈ సందర్భంగా హైవే నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, సంబంధిత పనుల వివరాలను తెలుసుకున్నారు. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ప్రాంతాల అభివృద్ధికి కూడా ఈ హైవే దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.

12 గంటల్లోనే అదృశ్యమైన ఆరేళ్ల బాలుడి ఆచూకీ గుర్తింపు



మూడు ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాలుడిని గుర్తించిన కేసముద్రం పోలీసులు

మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక కుటుంబం ఉపాధి నిమిత్తం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ప్రాంతానికి వచ్చి స్థానికంగా ఒక పరిశ్రమలో పనిచేస్తూ నివాసం ఉంటోంది. ఈ క్రమంలో కుటుంబంలోని ఆరేళ్ల బాలుడు కదరి రాయ్‌సింగ్‌ను తండ్రి మందలించడంతో బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు.

బాలుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తండ్రి కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీసులు అప్రమత్తమై బాలుడి ఆచూకీ కోసం మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

మూడు బృందాలు సమన్వయంతో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టి, అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషిస్తూ ముందుకు సాగాయి. పోలీసుల సమష్టి కృషి, చురుకైన చర్యల ఫలితంగా కేవలం 12 గంటల్లోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాలుడు కదరి రాయ్‌సింగ్ ఆచూకీని విజయవంతంగా గుర్తించారు.

అనంతరం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, ఎస్. ఐ క్రాంతి కిరణ్, పీసీ మోహన్, రాజు కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో బాలుడిని అతని తండ్రికి క్షేమంగా అప్పగించారు. తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తిరిగి తండ్రి చెంతకు చేరడంతో కుటుంబ సభ్యులు ఊరట చెందారు.

అదృశ్యమైన బాలుడి ఆచూకీని కేవలం 12 గంటల్లోనే గుర్తించి, సురక్షితంగా తండ్రికి అప్పగించడంలో చురుకైన పాత్ర పోషించిన కేసముద్రం పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ అభినందించారు.

బాలల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ గుర్తించేందుకు పోలీస్ శాఖ తక్షణ స్పందనతో, సమన్వయంతో పనిచేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

ఆమనగల్లుకు మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు

నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనానికి భూమిపూజ

ఆమనగల్లు పట్టణ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడమే



లక్ష్యంగా ఆమనగల్లు పట్టణానికి మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు రానున్నాయని మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ అన్నారు. సోమవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుగుతోందన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా పట్టణానికి అవసరమైన మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలను తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణంతో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గీత, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చుక్క అల్లాజిగౌడ్,కండె భాస్కర్, పూసల సత్యం, సురేష్ నాయక్, కొండల్ రెడ్డి, ధోని కుమార్, శివ నేత, ట్రాఫిక్ కానిస్టేబుల్ శీను నాయక్. తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 17, 2026

ఆది సాయికుమార్, 7 పి.ఎం. ప్రొడక్షన్స్, శ్రీ చక్ర మూవీస్ ఎల్ఎల్ పీ, డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్ కాంబో సినిమా "అరుంధతి నక్షత్రం" ఘనంగా ప్రారంభం

జన తెలంగాణ సినిమా

ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "అరుంధతి నక్షత్రం". ఈ సినిమాలో మేఘ శెట్టి, మధు దామరాజు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమాతో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న నిర్మాణ సంస్థ 7 పి.ఎం. ప్రొడక్షన్స్, శ్రీ చక్ర మూవీస్ ఎల్ఎల్ పి బ్యానర్స్ "అరుంధతి నక్షత్రం" సినిమాను నిర్మిస్తున్నాయి. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో చిత్ర దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ రూరల్ ఫ్యామిలీ డ్రామా కథతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని సందీప్ అగరం, అష్మిత రెడ్డి బాసాని, డా.సూర్యకాంతి కూచిభొట్ల నిర్మిస్తున్నారు.

ఈ రోజు హైదరాబాద్ లో "అరుంధతి నక్షత్రం" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి యాక్టర్ సాయి కుమార్ క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్స్ రమేష్ పుప్పాల, సూర్యకాంతి కూచిభొట్ల కెమెరా స్విచ్ఛాన్ చేశారు. చిత్ర నిర్మాతలు స్క్రిప్ట్ అందించారు. "అరుంధతి నక్షత్రం" ఆది సాయికుమార్ 28వ సినిమాగా రాబోతోంది.

"అరుంధతి నక్షత్రం" సినిమా అనౌన్స్ మెంట్ సందర్భంగా మేకర్స్ స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమాను గుర్తుచేసేలా మెమొరీ కార్డ్ లోని ఫొటోస్ ను పోస్టర్స్ గా ప్రింట్ చేసి "అరుంధతి నక్షత్రం" సినిమా రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అనౌన్స్ మెంట్ వీడియో ద్వారా ఇది ఒక మంచి రూరల్ ఫ్యామిలీ డ్రామా అని అర్థమవుతోంది. ఈ నెలలోనే "అరుంధతి నక్షత్రం" సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించబోతున్నామని, తమ బ్యానర్ కు మరింత పేరు తెచ్చేలా ఈ సినిమా ఉంటుందని ప్రొడ్యూసర్స్ తెలిపారు.

నటీనటులు – ఆది సాయికుమార్, మేఘ శెట్టి, మధు దామరాజు, తదితరులు

టెక్నీషియన్స్



సౌండ్ డిజైనర్ – అశ్విన్ రాజశేఖర్
కాస్ట్యూమ్ డిజైనర్ – ఆర్తి విన్నకోట, ప్రియాంక వీరబోయిన
లిరిక్స్ – సనరే
ఎడిటర్ – నరేష్ అడుపా
డీవోపీ – ఫహాద్ అబ్దుల్ మజీద్
ప్రొడక్షన్ డిజైనర్ – ప్రియ నాయర్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – ప్రజ్నయ్ కోనిగరి
మ్యూజిక్ – సురేష్ బొబ్బిలి
బ్యానర్స్ – 7 పి.ఎం. ప్రొడక్షన్స్, శ్రీ చక్ర మూవీస్ ఎల్ఎల్ పి
ప్రొడ్యూసర్స్ – సదీప్ అగరం, అష్మిత రెడ్డి బాసాని, డా.సూర్యకాంతి కూచిభొట్ల
స్క్రిప్ట్, డైరెక్షన్ – రాహుల్ శ్రీనివాస్
డిజిటల్ – కనెక్ట్ డిజిటల్
పీఆర్ఓ – గాండ్ల శ్రీనివాస్ (జి.ఎస్. మీడియా)

'ది సెస్సో' చిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నాను - ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ఆకాష్ జగన్నాథ్

జన తెలంగాణ సినిమా

గ్రేస్ గ్రిట్ ఫిల్మ్స్ బ్యానర్ మీద బి.ఎన్. రవి నిర్మాణంలో యశ్ రాజ్, మౌపియ గౌస్వామి, ఈశ్వర్ పెంటి, పూజా రెడ్డి ప్రధాన పాత్రల్లో యశ్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'ది సెస్సో'. ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను సోమవారం నాడు విడుదల చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి హీరో ఆకాష్ జగన్నాథ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి చిలుముల మదన్ రెడ్డి, అశోక్ యాదవ్, ప్రభు రావులకోలు, నర్సింగ్, శ్రావణ్ రావులకోలు తదితరులు అతిథులు విచ్చేసి టీంను అభినందించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో..

ఆకాశ్ జగన్నాథ్ మాట్లాడుతూ .. 'నన్ను ఈ మూవీ టీం అప్రోచ్ అయింది. ట్రైలర్ చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఈ మూవీలో హీరో, హీరోయిన్ చాలా బాగున్నారు. ఇలానే ఈ టీం మరిన్ని సినిమాలు తీయాలని, 'ది సెస్సో' చిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ మూవీకి పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

యశ్ రాజ్ మాట్లాడుతూ .. 'మా 'ది సెస్సో' చిత్రాన్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మాకు ఇది మొదటి మెట్టు. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన నా టీంకు థాంక్స్. సినిమా లైఫ్ అంటే చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. కానీ ఆ అందమైన జీవితం వెనకాల చాలా ఇబ్బందులు ఉంటాయి. సొసైటీ గురించి నాకు వచ్చిన థాట్ ఈ చిత్రానికి బీజం వేసింది. ఈ మూవీ బేసిక్ హ్యూమన్ ఎమోషన్ నుంచి పుట్టిందే. ఓవర్‌నైట్ స్టార్ అవ్వాలని ఇండస్ట్రీకి రాలేదు. ఇండస్ట్రీకి వచ్చాక నేను చాలా నేర్చుకున్నాను. ఇంకా నేర్చుకుంటాను. మన నిజాయితీయే ఇక్కడ నిలబెడుతుంది. మా నిర్మాత బి.ఎన్.రెడ్డి గారి సహకారం మర్చిపోలేను. నేను అడగగానే ఇంత దూరం వచ్చిన అశోక్ గారికి, ఆకాష్ జగన్నాథ్ గారికి థాంక్స్. మౌపియ ఎంత అందంగా ఉంటుందో, ఆమె నటన కూడా అంతే అందంగా ఉంటుంది' అని అన్నారు.

గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్ మాట్లాడుతూ .. 'సినిమా తీయడం అంటే మాములు విషయం కాదు. కనిపించడానికి 3 గంటల సినిమా. కానీ దీని వెనుక మూడు వందల రోజుల కష్టం ఉంటుంది. ఎంతో కష్టపడితేనేగాని హీరో అవ్వలేరు. కష్టం విలువ నాకు తెలుసు. అందుకే నేను ఇంత వరకు వచ్చాను. నా సపోర్ట్ ఈ మూవీ టీమ్‌కి ఎప్పుడూ ఉంటుంది. ఈసారి జరిగే ఈవెంట్‌కు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను, శ్రీశైలం యాదవ్‌ను తప్పకుండా తీసుకువస్తాను' అని అన్నారు.



మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మాట్లాడుతూ .. "ది సెస్సో' ట్రైలర్ బాగుంది. సినిమాకి పని చేసిన ప్రతీ ఒక్కరికీ విజయం దక్కాలి. దర్శక నిర్మాతలకు మంచి పేరు రావాలి. అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

నిర్మాత బి.ఎన్ రెడ్డి మాట్లాడుతూ .. 'సినిమా అంటే కేవలం 3గంటలు మాత్రమే. కానీ దాని ప్రయాణం మాత్రం మూడు వందల రోజులు ఉంటుంది. మేము ఇంత దూరం రావడానికి ఎంతో కష్టపడ్డాం. మా టీమ్ అంతా చాలా కష్టపడి ఈ సినిమా తీశాం. మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

మౌపియ గౌస్వామి మాట్లాడుతూ .. 'నాకు ఇంత మంచి అవకాశమిచ్చిన వారికి నా కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరు ఈ సినిమా తప్పక చూడండి. ఈ సారి తప్పకుండా తెలుగులో మాట్లాడతాను' అని అన్నారు.

తారాగణం : యష్ రాజ్, మౌపియా గౌస్వామి, ఈశ్వర్ పెంటి, పూజా రెడ్డి తదితరులు

టెక్నికల్ టీం

బ్యానర్ : గ్రేస్ గ్రిట్ ఫిల్మ్స్
నిర్మాత : బి.ఎన్. రవి
రచన ఉ దర్శకత్వం: యష్ రాజ్
ఝూ: ఖూ విజయ్
సంగీత దర్శకుడు: విశ్వదీప్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అశోక్ మాకిరెడ్డి, రవితేజ అర్ల
మేనేజర్: రూపేష్ చౌదరి గొల్ల
కో-డైరెక్టర్: సంతోష్ పెంట
ఎడిటర్: హరి
ూ=ూ : సాయి సతీష్

నవంబర్ 20న విడుదలవుతోన్న 'మన డాక్టర్ బాబే' చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను - ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రాజ్ తరుణ్

జన తెలంగాణ సినిమా

'మన డాక్టర్ బాబే' సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను – ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ నటుడు అలీ

శరణ్య, సుధీక్ష సమర్పణలో స్కంద ఫిల్మ్స్ బ్యానర్ మీద కృతాక్షి నిర్మాణంలో తెరు చలపతి కుమార్ పువ్వల తెరకెక్కిస్తున్న చిత్రం 'మన డాక్టర్ బాబే'. ఈ మూవీతో శ్రీ స్కంద హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాలో మోహన సిద్ధి, శృతి శంకర్, అలీ, రాజీవ్ కనకాల, శాంతి, కోటేశ్వరరావు ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ మూవీని నవంబర్ 20న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో రాజ్ తరుణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్లో..

అలీ మాట్లాడుతూ .. "చలపతి మీద నమ్మకంతో శ్రీ స్కంద తన సొంత డబ్బులు పెట్టి 'మన డాక్టర్ బాబే' చిత్రాన్ని నిర్మించాడు. చలపతి, శ్రీ స్కంద కష్టాన్ని నేను చూశాను. చిన్న చిత్రమా? పెద్ద సినిమానా? అని ఆడియెన్స్ పట్టించుకోరు. కథలో బలం ఉంటే, కంటెంట్ ఉండే ప్రేక్షకులు విజయాన్ని అందిస్తారు. 'మన డాక్టర్ బాబే' సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను. నవంబర్ 20న విడుదలవుతోన్న చిత్రాన్ని చూసి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నానరు.

రాజ్ తరుణ్ మాట్లాడుతూ .. "మన డాక్టర్ బాబే' చిత్రంతో నిర్మాతగా, హీరోగా వస్తున్న శ్రీ స్కందకి ఆల్ ది బెస్ట్. తెలుగు హీరోయిన్లను చూస్తుండటం ఆనందంగా ఉంది. అలీ గారితో నటించే అదృష్టం రాకపోయినా.. ఆయనతో స్టేజ్ పంచుకునే అవకాశం ఇప్పుడు వచ్చింది. చలపతికి ఈ చిత్రంతో మంచి విజయం దక్కాలి. డైరెక్టర్ హర్ష గారు చలపతి గురించి ఎంతో గొప్పగా చెప్తుంటాడు. కిషోర్ గొప్ప కెమెరామెన్. నవంబర్ 20న 'మన డాక్టర్ బాబే' చిత్రం విడుదల అవుతోంది. థియేటర్లో ఈ సినిమాని చూడండి. ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

హీరో శ్రీ స్కంద మాట్లాడుతూ .. "మన డాక్టర్ బాబే' సినిమాకి ప్రీమియర్లు వేశాం. చూసిన వారంతా అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు. చలపతి గారు ఈ మూవీని గొప్పగా తెరకెక్కించారు. నవ్విస్తూ మంచి సందేశాన్ని ఇచ్చేలా సినిమాని రూపొందించారు. ఎమోషన్స్ కూడా అందరినీ ఆకట్టుకుంటాయి. చలపతి గారితో పని చేయడం ఆనందంగా ఉంది. కిషోర్ గారు మాకు మంచి విజువల్స్ ఇచ్చారు. అలీ గారితో నటించడం నా అదృష్టం. మా సినిమా ప్రతీ ఒక్కరినీ ఎంటర్టైన్ చేస్తుంది. ఆడియెన్స్ పెట్టే డబ్బులు వృథా కావు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన కృతాక్షి, మా బావ గౌతమ్ గారికి, మురళీ గారికి థాంక్స్. అందరూ ఈ చిత్రాన్ని చూసి నన్ను సపోర్ట్ చేయండి' అని అన్నారు.

దర్శకుడు చలపతి కుమార్ పువ్వల మాట్లాడుతూ .. "శ్రీ స్కంద వల్లే 'మన డాక్టర్ బాబే' సినిమా ఈ స్థాయి వరకు వచ్చింది. శృతి శంకర్, మోహన సిద్ధి చక్కగా నటించారు. నిర్మాణంలో కృతాక్షి గారు ఎక్కడా, ఎప్పుడూ రాజీ పడలేదు. అలీ గారు ఎప్పుడూ నాకు సపోర్ట్ చేస్తుంటారు. ఈ చిత్రంలో ఆయన కామెడీ అద్భుతంగా ఉంటుంది. రాజీవ్ కనకాల గారు, శాంతి గారు అందరూ గొప్పగా నటించారు. మా కోసం వచ్చిన రాజ్ తరుణ్ గారికి థాంక్స్. మా సినిమా నవంబర్ 20న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

శృతి శంకర్ మాట్లాడుతూ .. "మా కోసం వచ్చిన రాజ్ తరుణ్ గారికి



థాంక్స్. మా చిత్రం నవంబర్ 20న రాబోతోంది. చలపతి గారితో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. శ్రీ స్కంద గారి వల్లే సినిమా ఈ స్థాయికి వచ్చింది. అందరూ మా మూవీని చూసి హిట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు. అందరినీ నవ్వించేలా మా సినిమా ఉంటుంది. నవంబర్ 20న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

మోహన సిద్ధి మాట్లాడుతూ .. "మన డక్టర్ బాబే' టీజర్, ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. చలపతి గారు మా అందరినీ బాగా చూసుకున్నారు. కిషోర్ గారు మా అందరినీ అద్భుతంగా చూపించారు.

కూర్మావతారం దర్శకుడు హర్షవర్దన్ మాట్లాడుతూ .. 'దర్శకుడు చలపతి గారు మంచి వ్యక్తి. 'మన డాక్టర్ బాబే' ట్రైలర్ బాగుంది. నవంబర్ 20న ఈ చిత్రం రాబోతోంది. ఈ సినిమాని చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

నటీనటులు : శ్రీ స్కంద, మోహన సిద్ధి, శృతి శంకర్, అలీ, రాజీవ్ కనకాల, శాంతి, కోటేశ్వరరావు తదితరులు

టెక్నికల్ టీం

బ్యానర్ :స్కంద ఫిల్మ్స్ బ్యానర్
నిర్మాత: కృతాక్షి
దర్శకుడు: తేరు చలపతి కుమార్
సంగీతం :మనోజ్ కుమార్ బూసం
కెమెరా : కిషోర్ బోయిదాపు
ఎడిటర్ : సెల్వ కుమార్
రచయిత : రామకృష్ణ గరగ
లిరిక్స్ : రాంబాబు గోసాల, శర్వాణి సిరి గిరిధర్
పీఆర్వో : సాయి సతీష్

పాదాలతో ఆశీర్వదించే బాబాపై బయోపిక్.. ఇందిర నుంచి సోనియా వరకూ ఆయన్ను దర్శించుకున్నవారే



నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా వచ్చిన 'హనుమాన్ అంశ్' చిత్రం సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో బాబా బయోపిక్ వెండితెరకెక్కనుంది. ప్రఖ్యాత సిద్ధమహాయోగి, వయసును ఓడించిన మార్మికుడిగా పేరొందిన దేవ్‌రహా బాబా (ణవజఝీఝ్ఝ ఝీఝ) జీవితం ఆధారంగా 'రుద్రయోగి' (=బఎఝీఎశీస్త్రఅ) పేరుతో ఈ సినిమా రూపొందనున్నట్లు తాజాగా రచయిత విక్రమ్ మిశ్ర ప్రకటించారు. తాను రాసిన 'మహాదేవ్ అంశ్' పుస్తకం ఆధారంగా, జాతీయ అవార్డు గ్రహీత రవిరాజ్ ముర్ము ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో దేవ్‌రహా బాబా జీవితంలోని ఆసక్తికరమైన అంశాల గురించి మరోసారి చర్చ మొదలైంది.

మంచె మీదే నివాసం.. పాదాలతో ఆశీర్వాదం

దేవ్‌రహా బాబా ఎప్పుడు జన్మించారో, తన జన్మస్థలమేంటో ఎవ్వరికీ తెలియదు. 20వ శతాబ్దం తొలినాళ్లలో ఆయన తొలిసారిగా ఉత్తర్‌ప్రదేశ్ దేవరియా జిల్లాలోని ఓ పట్టణ ప్రజలకు సాధువుగా కనిపించారు. అక్కడి సరయూ నది సమీపంలో వెదురు మంచెను ఏర్పాటు చేసుకొని దానిపైనే నివాసం ఉండేవారు. శరీరం పైభాగంలో ఎలాంటి ఆచ్ఛాదన లేకుండా కనిపించే ఆయన కేవలం నదిలో స్నానానికి మాత్రమే కిందకు దిగేవారు. క్రమంగా స్థానికులు తనను దర్శించుకోవడం మొదలుపెట్టారు. వారు ఆయన్ను దేవ్‌రహా బాబా అని పిలుచుకొనేవారు. తన వద్దకు వచ్చేవారిని పాదాలతో ఆశీర్వదించడం ఆయన శైలి. తన మహిమల గురించి రకరకాల కథలు ప్రచారంలో ఉండేవి. దీంతో క్రమంగా ఇతర ప్రాంతాల నుంచి కూడా దేవ్‌రహా బాబాను దర్శించుకోవడానికి ప్రజలు తరలివచ్చేవారు. కొన్నాళ్ల తరువాత ఆయన వృందావన్‌కు తరలివెళ్లారు. అక్కడా ఆయన యమునా నది సమీపంలో మంచెను నిర్మించుకొని నివసించేవారు.

దేవ్‌రహా బాబా దేశంలోని పలు ప్రాంతాలను సందర్శించి అక్కడే కొన్నాళ్ల పాటు ఉండిపోయేవారు. ప్రజలు ఒక్కోచోట ఆయన్ను ఒక్కో పేరుతో పిలిచేవారు. ఒడిశాలోని గంజాంలో పూర్ణేశ్వరి మా తారా తరిణి శక్తి పీఠం ప్రాంతంలో ఆయన్ను చమత్కారీ బాబా అని పిలిచేవారు. ఎప్పుడూ రామనామ స్మరణ చేస్తూ ఒంటరిగా గడపడానికే దేవ్‌రహా బాబా ఇష్టపడేవారు.

ఇందిరా గాంధీ నుంచి సోనియా గాంధీ వరకూ..

దేవ్‌రహా బాబాను విశ్వసించేవారిలో సామాన్యులే కాదు, దేశాన్ని ఏలిన దిగ్గజ నేతలు కూడా ఉండటం విశేషం. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ, కేంద్ర మాజీ హోం మంత్రి బూటా సింగ్ కూడా ఆయన్ను దర్శించుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఎంతో మంది నేతలు తరలి వచ్చి, గంటల పాటు వేచి ఉండి దేవ్‌రహా బాబా ఆశీర్వాదాలు తీసుకొనేవారు.

ఆయన వయసు ఓ రహస్యం

దేవ్‌రహా బాబా వయసెంత అనేది ఓ రహస్యంగా మిగిలిపోయింది. ఆయన జనబాహుళ్యంలోకి రావడానికి ముందు హిమాలయాల్లో కఠినమైన ఆధ్యాత్మిక దీక్షలు చేశారని, ఆకలిని జయించే కేచరి ముద్రపై పట్టు సాధించారని, దానివల్లే సాధారణ మానవుల కన్నా సుదీర్ఘ కాలం జీవించారని ప్రచారంలో ఉంది. ఆయన వయసు 250 ఏళ్ల నుంచి 700 ఏళ్ల మధ్య ఉండొచ్చన్న వాదనలు ఉన్నాయి. ఆయన కనీసం 150 ఏళ్లపైనే జీవించినట్లు భారత తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ఓ సందర్భంలో చెప్పడం విశేషం. తన తండ్రి బాల్యంలోనే దేవ్‌రహా బాబాను దర్శించుకున్న విషయాన్ని తనతో ఓ సందర్భంలో చెప్పారని బాబూ రాజేంద్ర ప్రసాద్ 73 ఏళ్ల వయసులో వెల్లడించారు. అయితే దేవ్‌రహా బాబా దీర్ఘకాలిక జీవితంపై నిర్ధారిత సమాచారమేదీ లేదు. 1990 జూన్ 19న ఆయన మహా సమాధిలోకి వెళ్లి జీవితాన్ని ముగించారు.

క్రేజీ అప్‌డేట్.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎన్టీఆర్

హైదరాబాద్: తెలుగు సినీ ఇండస్ట్రీలో మరో ఆసక్తికర కాంబినేషన్ సిద్ధమవుతోంది. ఎన్టీఆర్ (చీ=) కథానాయకుడిగా అనిల్ రావిపూడి (ూఅఅశ్రీ =ఝజఅజూబఎఅ) దర్శకత్వంలో ఓ మూవీ పట్టాలెక్కనుంది. శనివారం ఈ విషయాన్ని తెలియజేస్తూ అనిల్‌తో కలిసి దిగిన ఫొటోను తారక్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'నవ్వుల విందు సిద్ధమవుతోంది' అని ఎన్టీఆర్ ప్రకటించారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై నందమూరి కల్యాణ్‌రామ్ ఈ సినిమాను నిర్మించనున్నారు. 'మన కాంబినేషన్ ఎప్పటి నుంచో బాకీ ఉంది తారక్ సర్. పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రం రాబోతోంది. త్వరలో =శీశ్రీశ్రీఅఅస్త్ర.. కాదు కాదు.. =ూఖీూ-అఅస్త్ర (కింద పడి పడి నవ్వటం) త్వరలోనే' అని అనిల్ పోస్ట్ చేశారు.

ఊహించని కాంబినేషన్..

ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' చేస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీ వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ యాక్షన్ థ్రిల్లర్‌గా నీల్ దీన్ని తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు అనిల్ రావిపూడి రాబోయే సంక్రాంతి లక్ష్యంగా 'జనవరి 12న విడుదల' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా నటిస్తున్న ఈ మూవీ పూర్తి వినోదాత్మక చిత్రంగా రూపుదిద్దుకుంటోంది.

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్టీఆర్-అనిల్ మూవీ ప్రకటనను ఎవరూ ఊహించలేదు. ఎందుకంటే, ప్రశాంత్ నీల్‌తో సినిమా అయిన తర్వాత ఎన్టీఆర్-త్రివిక్రమ్‌ల మైథలాజికల్ మూవీ పట్టాలెక్కాల్సి ఉంది. కార్తికేయుడి కథతో రానున్న ఈ చిత్ర ప్రీ ప్రొడక్షన్ పనులకు కాస్త ఎక్కువ సమయం కావాల్సి రావడంతో ఈలోగా అనిల్‌తో ఎన్టీఆర్ మూవీ చేసేందుకు సిద్ధమయ్యారు. వేగంగా సినిమాలను తీయడంలో అనిల్ రావిపూడిది అందెవేసిన చేయి. పైగా, వినోదం పంచుతూనే కథానాయకుడి పాత్రకు కావాల్సిన హీరోయిజాన్ని చూపించగల దర్శకుడు అనిల్. అందుకే ఎన్టీఆర్ ఈ ఎంటర్‌టైనర్‌కు ఓకే చెప్పి ఉంటారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775